# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం.....!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 94, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం -19 - జూన్ - 2025


## ఇరాన్ సుప్రీం లీడర్‌ను హతమార్చేస్తేనే యుద్ధానికి ముగింపు

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రతరం అవుతోంది.

ఇరుదేశాలు మిస్సైళ్లతో విరుచుకుపడుతున్నాయి.




టెల్ అవీవ్: ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రతరం అవుతోంది. ఇరుదేశాలు మిస్సైళ్లతో విరుచుకుపడుతున్నాయి. మిగతా 2లో

## అమెరికాలో కాల్పుల కలకలం.... ముగ్గురి మృతి

అమెరికాలో మరోసారి కాల్పుల ఘటనతో ఉద్రిక్తత

ఉటా రాష్ట్రంలోని సెంటెనియల్ పార్క్‌లో దారుణం



అగ్రరాజ్యం అమెరికాలో మరోమారు నెత్తురోడింది. ఉన్మాదుల తుపాకుల తూటాలకు అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. తాజాగా, ఉటా రాష్ట్రంలో జరిగిన ఓ పండుగలో చెలరేగిన మిగతా 2లో

## కూటమి గెలిచాక వారిని ఊరు విడిచి వెళ్లిపోమన్నారు



పల్నాడు జిల్లాలో జగన్ తీవ్ర ఆరోపణలు

పల్నాడు జిల్లా రెంటపాళ్లలో మాజీ సీఎం జగన్ పర్యటన

ఆత్మహత్య చేసుకున్న ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి పరామర్శ

ఏపీలో అభివృద్ధి, సంక్షేమం లేవని, 'రెడ్ బుక్ రాజ్యాంగం' నడుస్తోందని విమర్శ

నాగమల్లేశ్వరరావును బెదిరించిన సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

## తెదేపా కార్యకర్తలు అలిగే పరిస్థితి ఇకపై రానివ్వను

ప్రపంచ రికార్డు ని లక్ష్యంగా భారీ యోగా కార్యక్రమం

తెదేపా కార్యకర్తలు అలిగే పరిస్థితి ఇకపై ఎప్పుడూ రానివ్వనని తెదేపా అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

ఎత్తిన జెండా దించకుండా పార్టీ కోసం పని చేసే కార్యకర్తలు ఎంతో మంది ఉన్నారని, వారే పార్టీకి బలం, బలగమని చెప్పారు.

తెదేపా కార్యకర్తలు చాలా పవర్‌ఫుల్‌గా ఉంటారని, అలక వస్తే కాడి వదిలేస్తారు తప్ప.. వేరే పార్టీలోకి వెళ్లరని అన్నారు.

విశాఖ వి కన్వెన్షన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమీక్ష సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు."నేను మెచ్చిన నగరం విశాఖపట్నం.

రాష్ట్రమంతా ఒక ఎత్తు.. విశాఖ ఒక ఎత్తు.

మంచివాళ్లు ఎక్కువగా ఉన్న నగరమిది.

కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ తెదేపా.

మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం.

కార్యకర్తల గౌరవాన్ని పెంపొందిస్తాను.

ఎన్నికల ముందు మనం ఎన్నో హామీలు ఇచ్చాం.

మన మీద నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారు.

దీంతో దిల్లీలో కూడా మన పరపతి పెరిగింది.

వరల్డ్ రికార్డుకు రెడీ: విశాఖలో సీఎం చంద్రబాబు

'నేను మెచ్చిన నగరం విశాఖపట్నం.

విశాఖలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం

యోగాంధ్ర కార్యక్రమంపై చంద్రబాబు సమీక్ష

అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం



విశాఖపట్నం: తెదేపా కార్యకర్తలు అలిగే పరిస్థితి ఇకపై ఎప్పుడూ రానివ్వనని తెదేపా అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎత్తిన జెండా దించకుండా పార్టీ కోసం పని చేసే కార్యకర్తలు ఎంతో మంది మిగతా 2లో

## గుడిలో దోపిడీ జరిగినా పట్టించుకోనంత బిజీగా ఉన్నారా పవన్ కల్యాణ్ గారూ!



- ముక్తేశ్వరం ఆలయంలో పట్టపగలు దోపిడీ.
- పవన్ ను టార్గెట్ చేసిన యాంకర్ శ్యామల
- సనాతని పవన్ పట్టించుకోరా అంటూ వ్యాఖ్యలు
- అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఓ ప్రసిద్ధ ఆలయంలో పట్టపగలే దొంగలు చొరబడి లక్షల విలువైన ఆభరణాలను అపహరించుకుపోయిన ఘటన ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. మిగతా 2లో

## ఐసీసీ వరల్డ్ కప్ మ్యాచ్ లకు వైజాగ్ ఆతిథ్యమిస్తోందని గర్వంగా ప్రకటిస్తున్నాం



- 2025 ఐసీసీ మహిళల ప్రపంచకప్‌నకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం
- విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణ
- రాష్ట్ర క్రికెట్ ప్రస్థానంలో ఇది ఒక మైలురాయిగా అభివర్ణన
- యువత, ముఖ్యంగా బాలికలకు ఈ ఈవెంట్ గొప్ప స్ఫూర్తిదాయకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ క్రీడా కార్యక్రమానికి వేదిక కానుంది. మిగతా 2లో

## ఆరోగ్య వ్యవస్థపై రూ.6,500 కోట్ల అప్పు

ఆరోగ్య శాఖపై రూ.6,500 కోట్ల అప్పులు మిగిల్చారు

గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆరోగ్య వ్యవస్థ భ్రష్టుపట్టిందన్న సత్యకుమార్

ఆరోగ్యశ్రీకి రూ.2,500 కోట్లు, మందులకు రూ.1000 కోట్ల బకాయిలున్నాయని వెల్లడి

ఏడాదిలో మౌలిక వసతులు, సిబ్బంది నియామకంతో మార్పు తెచ్చామన్న మంత్రి




## హైదరాబాద్‌లోనే నా ఫోన్ ట్యాప్ చేశారు

ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది.

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫోన్ ట్యాపింగ్ పై సంచలన ఆరోపణలు చేశారు

తన ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని షర్మిల ఆరోపించారు.




ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు మిగతా 2లో

## కక్షతోనే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై కేసులు



- 'కాళేశ్వరం ప్రాజెక్టు రైతాంగానికి మేలు చేసే ప్రాజెక్టు. అలాంటి ప్రాజెక్టుపైనే విచారణ పేరిట కేసీఆర్, హరీశ్‌రావును పిలిచారు.
- ఫార్ములా ఈ కార్ రేసింగ్‌తో రాష్ట్రానికి మంచి పేరు వచ్చింది.

'కాళేశ్వరం ప్రాజెక్టు రైతాంగానికి మేలు చేసే ప్రాజెక్టు. అలాంటి ప్రాజెక్టుపైనే విచారణ పేరిట కేసీఆర్, మిగతా 2లో


## హైదరాబాద్‌లో గూగుల్ సంస్థకు మా 'వాళ్లే' పోటీ!

హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

డిజిటల్ భద్రతే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని వెల్లడి

నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్న సీఎం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి



హైదరాబాద్: హైటెక్ సిటీలో గూగుల్ సెక్యూరిటీ ఇంజినీరింగ్ సెంటర్ 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దానికి సమీపంలోనే ఇందిరా మహిళా శక్తి సెంటర్ మూడున్నర ఎకరాల్లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ మహిళలు గూగుల్‌కు గట్టి పోటీ అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్‌లో గూగుల్ సంస్థ ఏర్పాటు చేసిన సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను (జీఎస్ఈసీ) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచం వేగంగా డిజిటల్ యుగం వైపు పయనిస్తోందని, ఈ నేపథ్యంలో డిజిటల్ సమాచార భద్రత ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.




## గోదావరి - బనకచర్లకు ఆనాడే అంకురార్పణ జరిగింది

రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదు

రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారు

తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యం

"21-9-2016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది

## ఇరాన్ సుప్రీం లీడర్‌ను హతమారిస్తేనే యుద్ధానికి ముగింపు

ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఇరు దేశాల ప్రజలు ఆందోళనగా ఉన్నారు.ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఇరాన్ యుద్ధం గురించి పలు విషయాలను పంచుకున్నారు. టెహ్రాన్‌పై టెల్‌అవీవ్ చేస్తున్న దాడులను ఆయన సమర్థించారు. ఇరుదేశాల మధ్య సంఘర్షణను పెంచేకంటే త్వరగా యుద్ధాన్ని ముగించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ లక్ష్యంగా ఇజ్రాయెల్ పథకం రచించిందని, అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టెల్‌అవీవ్ ప్లాన్‌ను తిరస్కరించాడని మీడియాలో వార్తలు వచ్చాయి. అలా చేయడం వల్ల ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య పరిస్థితి దారుణంగా తయారవుతుందని అందుకే ట్రంప్ వీటో చేశారట. ఇరానీయన్లు ఒక్క అమెరికా పౌరుడినైనా చంపలేదు కాబట్టి అటువంటిది జరిగేవరకు.. రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకోం అని అని ఓ అమెరికా అధికారి వ్యాఖ్యానించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో నెతన్యాహు తాజా వ్యాఖ్యలకు ప్రాధాన్యం సంతరించుకుంది.“చాలా ఏళ్లుగా ఈ ప్రాంతంలో ఇరాన్ అస్థిరపరిచే శక్తిగా మారింది. అర శతాబ్దంగా ఇరాన్ పాలనతో ప్రతిఒక్కరూ భయపడేవిధంగా సంఘర్షణ వ్యాపించింది. సౌదీ అరేబియాలోని ఆరామ్‌కో చమురు క్షేత్రాలపైనా దాడులు జరిగాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాప్తి, విధ్వంసం, వ్యవస్థలను బలహీనం చేయడం పెరిగి పోయింది” అని నెతన్యాహు అన్నారు.ఇరాన్ అణు లక్ష్యాలు ప్రపంచానికి ప్రమాదకరమని నెతన్యాహు అభివర్ణించారు. “మేము కేవలం మా శత్రువుతో మాత్రమే యుద్ధం చేయడం లేదు. వారు ఇజాయెల్‌కు, అమెరికాకు మరణం అని నినాదాలు చేస్తున్నారు. మేము సైతం వారి దారిలోనే నడుస్తున్నాం. ఇది త్వరలో అమెరికాకు కూడా చేరుతుంది. ఇరాన్ చేపట్టిన ‘శాశ్వత యుద్ధం’ను అడ్డుకోవడానికి ఇజ్రాయెల్ చర్యలు చేపట్టింది. ఇరాన్ చేపట్టిన శాశ్వత యుద్ధం ప్రపంచాన్ని అణు విపత్తు వైపు నెడుతోంది. అయితే దురాక్రమణను అంతం చేయడం, దుష్ట శక్తులకు ఎదురించి పోరాడడం ద్వారా ఇజ్రాయెల్ దాన్ని అడ్డుకుంటోంది” అని నెతన్యాహు అన్నారు.మరోవైపు ఇరాన్ అణు కార్యక్రమం, శాస్త్రవేత్తలను లక్ష్యంగా చేసుకొని వారిని ‘హిట్లర్ అణు బృందం’గా నెతన్యాహు పోల్చాడు. వారితో ప్రపంచానికి పెను ముప్పు పొంచి ఉందన్నారు. ‘ఈరోజు టెల్ అవివ్, రేపు న్యూయార్క్ కావొచ్చు’ అని అన్నారు. తన అభిప్రాయం ప్రకారం ఇరాన్ దృష్టిలో అమెరికానే తొలి లక్ష్యం అని తెలిపారు.మరోవైపు ఇరాన్ దౌత్య చర్యలను నెతన్యాహు తొసిపుచ్చారు. అవి తప్పుదారి పట్టేంచేవన్నారు. వారు అబద్ధాలు, మోసంతో నకిలీ చర్చలను కొనసాగించి అమెరికాను ఇరకాటంలో పెట్టాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇరాన్ ఉద్దేశాలపై ఇజ్రాయెల్‌కు కచ్చితమైన నిఘా ఉందన్నారు. ఇరాన్ పెంచుతున్న క్షిపణుల తయారీ, అణు కార్యక్రమం కేవలం ఇజ్రాయెల్‌కు మాత్రమే ముప్పు కాదని, అరబ్ దేశాలు, యూరప్, అమెరికాకు సైతం ముప్పే అన్నారు. ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచినందుకు అమెరికాకు, అధ్యక్షుడు ట్రంప్‌నకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొన్నిసార్లు దుష్ట శత్రువుకు వ్యతిరేకంగా పోరాడాలి. దాన్ని అమెరికా ప్రజలు సహజంగానే అర్థం చేసుకుంటారు. అమెరికా అధ్యక్షుడు సైతం దాన్ని అర్థం చేసుకున్నారు. అందుకు అండగా నిలబడ్డారు అని నెతన్యాహు పేర్కొన్నారు.మరోవైపు ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. ఈశాన్య టెహ్రాన్‌లోని అండర్‌గ్రౌండ్ బంకర్‌లో ఖమేనీ కుటుంబంతో కలిసి తలదాచుకున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

## అమెరికాలో కాల్పుల కలకలం.... ముగ్గురి మృతి

కాల్పుల బీభత్సం, పసికందుతో సహా ముగ్గురిని బలిగొంది. ఈ దారుణ ఘటనతో యావత్ అమెరికా ఉలిక్కిపడింది, తుపాకీ సంస్కృతిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, ఉటా రాష్ట్రంలోని వెస్ట్ వ్యాలీ సిటీలో గల సెంటెనియల్ పార్క్‌లో ఆదివారం రాత్రి ‘వెస్ట్‌ఫెస్ట్’ పేరిట జరుగుతున్న వార్షిక కార్నివాల్ ఆనందోత్సాహాల మధ్య ఈ విషాదం చోటుచేసుకుంది. కార్నివాల్ రైడ్‌ల సమీపంలో ఈ ఘాతుకం జరిగినట్లు తెలుస్తోంది. వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు ఈ ఘటనను ధృవీకరిస్తూ, తమ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ప్రాథమిక సమాచారాన్ని వెల్లడించారు. “సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయి. పలువురు బాధితులు ఉన్నారు” అని పోలీసులు తమ పోస్టులో పేర్కొన్నారు.ఈ అమానుష కాల్పుల్లో 8 నెలల పసికందు ఎజ్రా పంతలియోన్, 20 ఏళ్ల పాల్ తాహి, 21 ఏళ్ల ఏంజెలికా చావెజ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరొకరికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

## గుడిలో దోపిడీ జరిగినా
## పట్టించుకోనంత బిజీగా ఉన్నారా పవన్ కల్యాణ్ గారూ!

అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఓ ప్రసిద్ధ ఆలయంలో పట్టపగలే దొంగలు చొరబడి లక్షల విలువైన ఆభరణాలను అపహరించుకుపోయిన ఘటన ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. ఈ ఉదంతంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల... ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. “మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోని గుడిలో పట్టపగలు బంగారం దోపిడీ జరిగినా పట్టించుకోలేనంత బిజీగా ఉన్నారా ‘ది సో కాల్డ్ సనాతని’ పవన్ కల్యాణ్ గారూ?” అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఈ మేరకు దోపిడీ వార్త క్లిప్పింగ్ ను కూడా శ్యామల సోషల్ మీడియాలో పంచుకున్నారు.వివరాల్లోకి వెళితే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం ముక్తేశ్వరంలో కొలువైన శ్రీముక్తికాంత క్షణముక్తేశ్వరాలయంలో శుక్రవారం (జూన్ 13) మధ్యాహ్నం ఈ చోరీ జరిగింది. ఆలయం మూసివేసిన సమయంలో గుర్తుతెలియని దుండగులు తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. గర్భగుడిలోని అమ్మవారి మెడలోని బంగారు, వెండి ఆభరణాలను అపహరించుకుపోయారు. వీటి విలువ సుమారు లక్షా నలభై వేల రూపాయలు ఉంటుందని ఆలయ వర్గాలు మరియు స్థానికులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీమ్ ఇన్‌ఛార్జ్ కె. ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలోని బృందం ఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలతో పాటు ఇతర కీలక ఆధారాలను సేకరించింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తును ముమ్మరం చేశారు. సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## ఐసీసీ వరల్డ్ కప్ మ్యాచ్ లకు
## వైజాగ్ ఆతిథ్యమిస్తోందని గర్వంగా ప్రకటిస్తున్నాం

భారత్ లో ఈ ఏడాది జరగనున్న ఐసీసీ మహిళల ప్రపంచకప్ క్రికెట్ పోటీలకు రాష్ట్రం ఆతిథ్యమివ్వనుందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం ప్రకటించారు. ఈ అంతర్జాతీయ టోర్నమెంట్‌లోని కొన్ని మ్యాచ్‌లు విశాఖపట్నంలోని ప్రఖ్యాత ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరుగుతాయని ఆయన వెల్లడించారు. ఈ పరిణామం రాష్ట్ర క్రీడారంగ ప్రగతిలో ఒక కీలక ఘట్టమని, యావత్ రాష్ట్రానికి గర్వకారణమని ఆయన అభివర్ణించారు.మంత్రి నారా లోకేశ్ ఈ విషయాన్ని తెలియజేస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ మహిళా క్రికెటర్లను విశాఖలోని ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన ఏసీఏ-వీడీసీఏ స్టేడియం స్వాగతించనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ ప్రస్థానంలో ఇది ఒక చారిత్రాత్మక అధ్యాయమని, రాష్ట్రానికి దక్కిన గొప్ప గౌరవంగా దీనిని పరిగణిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కేవలం ఒక క్రీడా కార్యక్రమంగా మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న బాలికలు పెద్ద కలలు కనడానికి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, అడ్డంకులను అధిగమించడానికి ఈ ఈవెంట్ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.యువజన సాధికారత, క్రీడల పట్ల తనకు ప్రగాఢమైన ఆసక్తి ఉందని గుర్తు చేస్తూ, ప్రపంచ క్రికెట్ వేదికపై ఆంధ్రప్రదేశ్ కేంద్ర స్థానంలో నిలవడం పట్ల తాను అమితమైన సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు.

## ‘పోలవరం-బనకచర్ల’కు అనుమతివ్వకండి

తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా ఆపాలని కోరుతూ కేంద్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి భూపేందర్ యాదవ్ కు లేఖ రాశారు.ఈ ప్రాజెక్టు గోదావరి నది నీటిని (200 టీఎంసీ) పోలవరం నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు మళ్లించాలని ప్రణాళికలు రచించింది. అయితే ఈ ప్రాజెక్ట్ గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కు విరుద్ధమని, అలాగే తెలంగాణ నీటి హక్కులకు భంగం కలిగించేలా ఉందని ఆరోపిస్తోంది.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన లేఖలో.. ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర జల సంఘ , గోదావరి నది నిర్వహణ బోర్డు , పర్యావరణ అనుమతులు పొందలేదని పేర్కొంది. డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను సైతం తెలంగాణతో పంచుకోలేదని తెలిపింది.

## కక్షతోనే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై కేసులు

హరీశ్‌రావును పిలిచారు.ఫార్ములా ఈ కార్ రేసింగ్‌తో రాష్ట్రానికి మంచి పేరు వచ్చింది. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కక్షతోనే కే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నది’ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. తమ నేతలపై ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావు అన్నారు. ప్రచారం గ్యారెంటీ కార్డు చూపిస్తూ ఓట్లు వేసుకొని మోసం చేసిన కాంగ్రెస్ నాయకులపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ మీద అరవడం కాదని.. మిస్ ఇంగ్లాండ్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన చిలిపి చేష్టలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## హైదరాబాద్‌లోనే నా ఫోన్ ట్యాప్ చేశారు

వైఎస్ షర్మిల ఫోన్ ట్యాపింగ్ పై సంచలన ఆరోపణలు చేశారు.తన ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని షర్మిల ఆరోపించారు. హైదరాబాద్‌లోనే తన ఫోన్ ట్యాప్ చేశారని అన్నారు. తాను ఎవరెవరితో మాట్లాడుతున్నానో ఎప్పటికప్పుడు జగన్‌కు చేరవేశారని అనుమానం వ్యక్తం చేశారు. ట్యాపింగ్ గుర్తించి వ్యక్తిగత ఫోన్లను మార్చినట్టు చెప్పారు. ఇదిలా ఉంటే షర్మిల కోసం ప్రభాకర్ రావు టీమ్ కోడ్ లాంగ్వేజ్ ఉపయోగించారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నింధితుడుగా ఉన్న ప్రభాకర్ రావు విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. గత కొంత కాలంగా విదేశాల్లో ఉన్న ఆయన ఇప్పుడు సిట్ విచారణకు హాజరవుతున్నారు. 600 మంది ఫోన్లు ట్యాపింగ్‌కు గురైనట్టు అధికారులు నివేధిక సిద్ధం చేశారు. నివేధిక ఆధారంగా ప్రభాకర్ రావుకు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

# తెదేపా కార్యకర్తలు అలిగే పరిస్థితి ఇకపై రానివ్వను

ఉన్నారని, వారే పార్టీకి బలం, బలగమని చెప్పారు.తెదేపా కార్యకర్తలు చాలా పవర్‌ఫుల్‌గా ఉంటారని, అలక వస్తే కాడి వదిలేస్తారు తప్ప.. వేరే పార్టీలోకి వెళ్లరని అన్నారు. విశాఖ వి కన్వెన్షన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమీక్ష సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.“నేను మెచ్చిన నగరం విశాఖపట్నం. రాష్ట్రమంతా ఒక ఎత్తు.. విశాఖ ఒక ఎత్తు. మంచివాళ్లు ఎక్కువగా ఉన్న నగరమిది. కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ తెదేపా. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం. కార్యకర్తల గౌరవాన్ని పెంపొందిస్తాను. ఎన్నికల ముందు మనం ఎన్నో హామీలు ఇచ్చాం. మన మీద నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారు. దీంతో దిల్లీలో కూడా మన పరపతి పెరిగింది. తెలంగాణలో తలసరి ఆదాయం ఎక్కువగా రావడానికి కారణం తెదేపా. వైకాపా మాటలను విశాఖ వాసులు నమ్మలేదు. ఇటీవల ఎన్నికల్లో వైకాపాను ఘోరంగా ఓడించారు. విశాఖకు రుణపడి ఉన్నాను. ఎంత చేసినా తక్కువే అనిపిస్తుంది. ముంబయికి పోటీగా విశాఖను అభివృద్ధి చేస్తాం.భోగాపురం ఎయిర్‌పోర్టు సిద్ధమవుతోంది. త్వరలోనే విశాఖలో మెట్రో వస్తుంది. గూగుల్ డేటా హబ్ విశాఖకు రానుంది. అనకాపల్లి జిల్లాలో మిత్తల్ స్టీల్‌ప్లాంట్ వస్తోంది. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడింది ఎన్డీయే ప్రభుత్వమే. ఇటీవల ఆర్థిక ప్యాకేజీ కూడా వచ్చింది. అభివృద్ధిలో రాజీపడను. రైల్వే జోన్‌కు భూమి కేటాయించాం. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చి.. మూడు రాజధానులు అన్నారు. అమరావతిని స్మశానంతో పోల్చారు. విశాఖను టూరిజం హబ్‌గా చేస్తాం. ఆకాశమే హద్దుగా విశాఖను అభివృద్ధి చేస్తాం. పాఠశాలలు తెరిచేలోపు తల్లికి వందనం ఇస్తామని చెప్పాం. మాట నిలబెట్టుకున్నాం. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. ఈ విషయాన్ని కాలర్ ఎత్తుకొని కార్యకర్తలు చెప్పాలి.డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. వైకాపా హయాంలో ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వలేదు. దీపం పథకాన్ని నేనే ప్రారంభించాను. ఇప్పుడు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నాం. విశాఖలో వైకాపా నేతలు భూములు కొట్టేశారు. ఎవరైనా భూములు జోలికి వస్తే, వెన్నులో భయం వచ్చేలా చేస్తాం. ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశాం. రోడ్డు మీద గుంత లేకుండా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం. రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రూ.21 వేలు ఇస్తాం.2019 ఎన్నికలకు ముందు నన్ను మోసం చేశారు. జగన్ మీడియాలో బాబాయ్‌కి గుండెపోటు అని ట్రోలింగ్ వేశారు. ఆ రోజు నేను దోషులను జైల్లో పెట్టి ఉంటే.. మనం అప్పుడు ఓడిపోయే వాళ్లం కాదు. బాబాయ్ హత్యపై.. నాటకాల రాయుడు నాటకాలు ఆడాడు. కోడి కత్తి, గులక రాయి డ్రామాలు ఆడారు. మొన్నే ఆయన ఇంటి దగ్గర అగ్ని ప్రమాదం డ్రామా ఆడాడు. పొదిలికి వెళ్లాడు.. అక్కడ రైతులను రెచ్చ గొట్టారు.. ఎదురువస్తే తొక్కేస్తామని ప్లకార్డ్స్ ప్రదర్శించారు. సీబీఎన్ వద్ద మీ రౌడీయిజం చెల్లదు. నేను ప్రజాస్వామ్యబద్ధంగా వెళ్తాను. గంజాయి, డ్రగ్స్‌కి రాష్ట్రంలో చోటు లేదు. పులివెందుల రాజకీయం చేస్తే తోక కట్ చేస్తాను.వాట్సప్ గవర్నెన్స్‌కి శ్రీకారం చుట్టాం. ఏపీ రోడ్లను బ్రహ్మాండంగా తయారు చేసే బాధ్యత నాది. పోర్టు, ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి. మొన్నటి ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేటు సాధించిన పార్టీ తెదేపా. 2029 ఎన్నికల్లో మళ్లీ మనం ఘన విజయం సాధించాలి” అని చంద్రబాబు అన్నారు.యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న ‘యోగాంధ్ర’ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. భద్రతాపరమైన అంశాలపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, “పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి” అని తెలిపారు.పర్యవేక్షణ బాధ్యతలను సెక్రటేరియట్ యూనిట్ సిబ్బందికి అప్పగించాలని, క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీతనం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. “యోగా నిర్వహణలో మనం ఒక కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మంది ఒకే ప్రాంతంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం” అని చంద్రబాబు వెల్లడించారు.“ఉదయం నుంచి నేను ఒకసారి కార్యక్రమ స్థలానికి వెళ్లి అన్ని ఏర్పాట్లను పరిశీలించాను. వర్షం వస్తుందనే అంచనాలతో, అనుకోని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నాం” అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నామని, ఎంతమంది వచ్చినా వారికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గత నెల రోజులుగా లేదా కొద్ది రోజులుగా ఈ కార్యక్రమం కోసం సాధన చేసిన వారందరూ ఇందులో పాలుపంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.పాల్గొనేవారి సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు సీఎం వివరించారు. “మొత్తం 34 బారికేడ్లను ఏర్పాటు చేశాం. ప్రతి బారికేడ్‌లో వెయ్యి మంది ఉండేలా స్పష్టమైన మ్యాపింగ్ తయారుచేశాం. వారికి సహాయంగా వాలంటీర్లను, కోచ్‌లను నియమించాం. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యులను కూడా అందుబాటులో ఉంచాం” అని చంద్రబాబు తెలిపారు. పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి వంద మందికి ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాటు చేశామని, గతంలో వెయ్యి మందికి ఒకటిగా పొరపాటున చెప్పిన దానిని సవరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఈవెంట్‌లో పాల్గొనేందుకు వచ్చేవారికి వాహన సౌకర్యాలు, వారు ఎప్పుడు బయలుదేరాలి, ఎప్పుడు కార్యక్రమ స్థలానికి చేరుకోవాలనే విషయాలపై కూడా ముందుగానే స్పష్టత ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 22 అంశాలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లేదా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నామని, దాదాపు 22 రికార్డులు వచ్చే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. “ఈ రికార్డులను కూడా నమోదు చేయడం కోసం ముందుకు పోతున్నాం” అని చంద్రబాబు వివరించారు. మొత్తం మీద, వ్యవసాయ భూములకు ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు విడుదల చేస్తూ కంప్యూటర్ బటన్ నొక్కారు.ఎకరాల లోపు 41,25,289 మంది రైతులకు రూ.2,349.83 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. 39.16 లక్షల ఎకరాలకు గాను ఈ డబ్బులు జమయ్యాయి.

## హైదరాబాద్‌లో గూగుల్ సంస్థకు
## మా ‘వాళ్లే’ పోటీ!



ఈ నేపథ్యంలో డిజిటల్ సమాచార భద్రత ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల డిజిటల్ సమాచారం సురక్షితంగా ఉన్నప్పుడే వారు క్షేమంగా ఉన్నట్లు భావించాలని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. డిజిటల్ భద్రతను పెంపొందించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. “గూగుల్ ఒక ఇన్నోవేటివ్ కంపెనీ, మా ప్రభుత్వం కూడా ఇన్నోవేటివ్‌గానే పని చేస్తుంది. రాష్ట్రంలో యువత నైపుణ్యాలను పెంచేందుకు ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం” అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా మారుతోందని, అందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే కారణమని వివరించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి లక్ష్యాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. “2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం” అని ఆయన పేర్కొన్నారు. ‘తెలంగాణ రైజింగ్’ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. “ఇక్కడి మహిళలు కేవలం లబ్ధిదారులుగా మిగిలిపోకుండా, ధనిక పెట్టుబడిదారులకు దీటైన పోటీదారులుగా ఎదుగుతున్నారు. ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు, వినూత్న విధానాలు తీసుకొస్తున్నాం” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

## గోదావరి - బనకచర్లకు
## ఆనాడే అంకురార్పణ జరిగింది




హైదరాబాద్: 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించుకున్నారు.. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే అంకురార్పణ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్లు నమస్తే తెలంగాణలో రాశారు అని సీఎం తెలిపారు. రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. బనకచర్ల వ్యవహారంపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణకు గోదావరి, కృషా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. “21-9-2016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. ఏటా 3వేల టీఎంసీల నీరు వృథాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తోందని అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారు. 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మొదట మాట్లాడింది కేసీఆరే. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా దస్త్రాల రూపంలో ఉంది. రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని ఆనాడు తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నాం. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించాం. అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతాం. తెలంగాణకు కృష్ణాలో 299 టీఎంసీలు సరిపోతాయని ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారు. ఆనాడు కేసీఆర్ చేసిన సంతకం ఇవాళ తెలంగాణకు ప్రతిబంధకంగా మారింది” అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

సీఎం వ్యాఖ్యలు ఖండించిన భారాస ఎంపీ

మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న భారాస ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం తెలిపారు. ఆనాడు తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ మాట్లాడారని వివరణ ఇచ్చారు. కృష్ణానదిని కలుపుతూ గోదావరి జలాలు తీసుకెళ్తే అభ్యంతరం లేదని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. సమావేశం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందన్నారు.

# కూటమి గెలిచాక వారిని ఊరు విడిచి వెళ్లిపోమన్నారు

పల్నాడు జిల్లా : రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే దీనికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన రెంటపాళ్లలో పర్యటించి, ఆత్మహత్యకు పాల్పడిన నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు.

“పోలీసు వేధింపులతోనే ఆత్మహత్య”

గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున రెంటపాళ్ల ఉపసర్పంచ్‌గా ఉన్న నాగమల్లేశ్వరరావుపై తెలుగుదేశం, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేశారని జగన్ ఆరోపించారు. ఆ ఆరోపణలతో పోలీసులు ఆయనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రంగా అవమానించారని అన్నారు. ఎన్నికల్లో కూటమికి అనుకూల ఫలితాలు వచ్చిన తర్వాత నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడులు చేసి, ఊరు విడిచి వెళ్లిపోవాలని, లేకపోతే రౌడీ షీట్ తెరుస్తామని స్వయంగా సీఐ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. “జూన్ 5వ తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును వదిలిపెట్టగా, ఆయన నేరుగా గుంటూరులోని తన సోదరుడి ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తన తండ్రి వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి, పోలీసులు తనను బెదిరించిన తీరును వివరించారు. పోలీసుల వేధింపుల వల్లే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తండ్రి ఎంత ప్రయత్నించినా కుమారుడిని కాపాడుకోలేకపోయారు” అని జగన్ ఆవేదనగా చెప్పారు.



“రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది”

రాష్ట్రంలో అభివృద్ధి గానీ, సంక్షేమం గానీ కనిపించడం లేదని, కేవలం ‘రెడ్ బుక్ రాజ్యాంగం’ మాత్రమే అమలవుతోందని జగన్ విమర్శించారు. “రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయనడానికి ఈ ఆంక్షలే నిదర్శనం. ఎన్నికల ఫలితాల సమయంలో తమకు అనుకూలమైన పోలీసు అధికారులను నియమించుకుని, కూటమిని గెలిపించుకోవడానికి అనేక అన్యాయాలకు పాల్పడ్డారు. ఈ విషయం ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసు” అని అన్నారు. నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆయన తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. “నాగమల్లేశ్వరరావును బెదిరించిన ఆ సీఐపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? భార్య, కుమార్తె ఉన్న నాగమల్లేశ్వరరావు కుటుంబానికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? ఘటన జరిగి ఏడాది గడిచినా ఆ కుటుంబం ఇంకా శోకంలోనే ఉంది” అని జగన్ ప్రశ్నించారు. ఇదే నియోజకవర్గంలో లక్ష్మీనారాయణ అనే మరో వైఎస్సార్‌సీపీ కార్యకర్త కూడా పోలీసుల వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడని, ప్రస్తుతం ఆయన చావుబతుకుల మధ్య ఉన్నాడని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆరోగ్య వ్యవస్థపై రూ.6,500 కోట్ల అప్పు

గత ఐదేళ్ల పాలనలో జగన్ సర్కార్ ఆరోగ్య వ్యవస్థను సైతం భ్రష్టు పట్టించిందని మంత్రి సత్యకుమార్ అన్నారు. మిగితా వ్యవస్థల మాదిరిగానే ఆరోగ్య వ్యవస్థను కూడా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.ప్రజలు కూడా చూశారని, దానికి అనుగుణంగానే తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థను మాత్రమే వారసత్వంగా తీసుకోవడం కాకుండా ఆరోగ్య వ్యవస్థ మీద కూడా దాదాపు రూ.6,500 కోట్ల అప్పులు ఉన్నాయన్నారు. ఆరోగ్య శ్రీ కింద రూ.2,500 కోట్లు, మందుల సరఫరాకు చెల్లించాల్సిన బకాయిలు రూ.1వెయ్యి కోట్లు, కాలేజీల నిర్మాణంలో 700 కోట్లు, నాడు నేడు కింద రూ.400 కోట్ల అప్పులు మిగిల్చారని అన్నారు.వచ్చిన ఏడాదిలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, హెచ్ఆర్ సిబ్బంది నియామకంతో కాస్త మార్పు తీసుకువచ్చామని తెలిపారు. ముఖ్యంగా ప్రైమరీ హెల్త్‌లో నేషనల్ హెల్త్ మిషన్ కింద 30 రకాల పథకాలు రాష్ట్రంలో నడుస్తున్నాయని చెప్పారు. రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమాలు విజయవంతం అవ్వడంతో కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్ల ఇన్సెంటివ్స్ కూడా విడుదల చేసిందని చెప్పారు. ఆరోగ్యశాఖలో ఏడాదిలోనే ఇలాంటి మార్పు తీసుకువచ్చామని అన్నారు. ఆరోగ్యశాఖను పూర్తిగా గాడినపెట్టే ప్రయత్నం చేస్తున్నామని అన్నారుగత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని ఇతర వ్యవస్థలతో పాటు ఆరోగ్య వ్యవస్థను కూడా పూర్తిగా నిర్వీర్యం చేసి భ్రష్టు పట్టించారని ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించారని, అందుకే ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థను వారసత్వంగా ఇవ్వడమే కాకుండా, ఆరోగ్య రంగంపై కూడా సుమారు రూ.6,500 కోట్ల మేర అప్పుల భారాన్ని మోపిందని ఆరోపించారు.గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల గురించి మంత్రి సత్యకుమార్ వివరిస్తూ, “ఆరోగ్యశ్రీ పథకం కింద చెల్లించాల్సిన బకాయిలు రూ.2,500 కోట్లు, మందుల సరఫరా సంస్థలకు ఇవ్వాల్సినవి రూ.1,000 కోట్లు ఉన్నాయి. వీటితో పాటు వైద్య కళాశాలల నిర్మాణ పనులకు సంబంధించి రూ.700 కోట్లు, నాడు-నేడు కార్యక్రమం కింద మరో రూ.400 కోట్ల అప్పులు కూడా మిగిల్చి వెళ్లారు” అని తెలిపారు. ఇన్ని అప్పులతో ఆరోగ్య వ్యవస్థను గందరగోళంలో పడేశారని ఆయన మండిపడ్డారు.అయితే, తాము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే వైద్య ఆరోగ్య రంగంలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. “మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, అవసరమైన మానవ వనరుల సిబ్బంది నియామకం చేపట్టడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణను బలోపేతం చేశాం. ముఖ్యంగా, జాతీయ ఆరోగ్య మిషన్ (నేషనల్ హెల్త్ మిషన్) కింద రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 రకాల పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయి” అని ఆయన వివరించారు.వివిధ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల పనితీరును మెచ్చిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రోత్సాహకంగా రూ.100 కోట్లను విడుదల చేసిందని ఆయన వెల్లడించారు. “కేవలం ఏడాది కాలంలోనే ఆరోగ్య శాఖలో ఇంతటి సానుకూల మార్పును తీసుకురాగలిగాం. శాఖను పూర్తిగా గాడిన పెట్టేందుకు, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది” అని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :17.06.2025 న దోర్నాల మండలం లోని నల్లగుంట్ల మరియు కొర్రప్రోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల




వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వ్యవసాయ మరియు అనుబంధ శాఖ ల అధికారులు ప్రతి మంగళవారం మిరియు బుధవారం రెండు గ్రామ లలో పర్యటన చేసి రైతులు సాగు చేసిన పంటలను సందర్శించి పంటల పై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహనా కల్పించడం, ప్రభుత్వ పథకాలను రైతులకు తెలియజేయడం, ఆధునిక మెలకువలు రైతులకు చెప్పడం, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవహగా న కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని రైతులకు వివరించారు. అలాగే ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామం లో సాగు చేసిన ప్రత్తి పంటను సందర్శించి ప్రస్తుతం ప్రత్తి పంటలో పచ్చ దోమ ను గుర్తించి ఈ పురుగు నివారణకు వేప గింజల కాషాయం ఎకరానికి 1 లీటరు పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేసారు. అలాగే కౌలు రైతులకు కౌలు కార్డులు గ్రామ రెవిన్యూ అధికారి ద్వారా పొందాలని తెలియజేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లో రైతులకు భూసారా పరీక్ష ఫలితల కార్డులను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జయ ప్రకాశ రావు, మల్లు నాయక్, పట్టు పరిశ్రమ %ూా% నాగరాజు నాయక్, సిబ్బంది ఆనందరావు, రైతులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులను పరామర్శించిన ఎమ్మెల్సీ...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్): బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు టౌన్‌కి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ షరీఫ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు కాగా ప్రస్తుతం వారు చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు..ఎంపీటీసీ షరీఫ్ గారు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించడమే కాక పార్టీ తరపున అన్ని విధాలుగా అండదండలు ఉంటాయని భరోసా కూడా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గురువిరెడ్డి, మండల కన్వీనర్ సుదర్శన్, మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, జిల్లా యాక్టివేట్ సెక్రటరీ కన్వీనర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి, జిల్లా బీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సింగరయ్య, సింగిల్ విండో చైర్మన్ పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ రాంబాబు, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు, బీసీ సెల్ అధ్యక్షులు సురేష్, వెంకటరామిరెడ్డి, జిల్లా బూత్ లెవెల్ ఎడ్యుకేట్ నెంబర్ థామస్, కొండపేట ఎంపీటీసీ నారాయణరెడ్డి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యోగేంద్రలో పాల్గొన్న బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి.....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 లో భాగంగా బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గౌరవ రితేష్ రెడ్డి,గౌరవ బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ గౌరవ మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డి కళాశాల ప్రాంగణంలో యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యక్తి తన శరీరానికి, మనసుకు మరియు ఆత్మకు సంబంధించిన సమతుల్యతను సాధించడం జరుగుతుందన్నారు. మానసిక ,శారీరక ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు .ఒత్తిడిని తగ్గించడానికి మరియు మానసిక స్పష్టతను పెంచడానికి తోడ్పడుతున్నారు.

## దుష్ప్రచారాలు నమ్మొద్దు చేయొద్దు - ఓ రైతు ఆవేదన

### దుష్ప్రచారాలను ఖండిస్తున్న రైతు కనుమర్లపూటి రామసుబ్బయ్య



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): పోరుమామిళ్ల మండలం సిద్ధవరం గ్రామ పంచాయితీ అగ్రహారం గ్రామనివాసి కనమర్లపూటి రామసుబ్బయ్య తండ్రి సుబ్బరామయ్య అను నాకు మా పెద్దల నుంచి సంక్రమించినటువంటి 9 ఎకరాలు 26 సెంట్లు భూమి కలదు వర్షాదార పంటలు వేసుకునేవాడిని,భూమి యొక్క వివరములు సర్వే నెంబరు 371/1 సిద్దవరం గ్రామపంచాయతీ పోరుమామిళ్ల మండలం అయితే ఇటీవల నాకు చెందినటువంటి భూమిని అగ్రిగోల్డ్ వారు కొన్నట్లుగా వారికి నేను అమ్మినట్లుగా ప్రస్తుతం కొన్ని దుష్ప్రచారాలు కొనసాగుతున్నాయి నాకు చెందినటువంటి నా భూమిని నేను ఎవరికీ అమ్మ లేదు అమ్మినట్లుగా ఎవరి దగ్గర సంతకం కూడా పెట్టలేదు ఈ దుష్ప్రచారాలను మానుకోవాలని ఇలాంటి అపోహలు కలిగించి నాకు మానసిక ఇబ్బందులు కలిగించవద్దని నా భూమి పైన నేను సర్వహక్కులు కలిగి ఉన్నానని ఈరోజుటి వరకు ఆన్లైన్ వన్ బి అడంగల్, పాసుబుక్కులు అన్ని కలిగి ఉన్నాను ఇటువంటి దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దని స్వయానా నేను తెలియజేయుచున్నాను ఇలాంటి దుష్ప్రచారాలు చేయుచున్నటువంటి వారిపైన ప్రభుత్వం వారు చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయదురని ఇటువంటి దుష్ప్రచారాలు భవిష్యత్తులో చేయకుండా కట్టడి చేయుదురని భావిస్తూ పత్రిక మరియు మీడియా పూర్వకంగా తెలియజేయుచున్నాను.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :18.06.2025 న దోర్నాల మండలం లోని ఎగువ చెర్లోపల్లి మరియు చిలకచర్లగూడెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ




అధికారి డి. జవహర్ లాల్ నాయక్, ముందుగా గ్రామం లో సాగు చేసిన ప్రత్తి పంట ను క్షేత్ర పర్యటన నిర్వహించి సస్య రక్షణ చెర్యలు మరియు ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలువుతున్న పథకాలైన భూసారా పరిరక్షణ పథకం, సబ్సిడీ విత్తనాలు, అన్నదాత సుఖీభవ-, ధర్తి ఆభ జన్ భగీరథ అభియాన్, వ్యవసాయ యంత్రికరణ, కార్డులు, పథకాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాగరాజు నాయక్, చెన్నయ్య, షేడ్రాక్ బాబు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రైతులు వద్ద ఉన్న పొగాకును మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్



యర్రగొండపాలెంనియోజకవర్గ ఇంచార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : నియోజకవర్గంలో రైతుల వద్ద ఉన్న పొగాకు ను ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. బుధవారం తహశీల్దార్ మంజునాథ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని రైతులు ఈ సంవత్సరం వైట్ బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేశారు. కంపెనీల వాళ్లు ముందు ప్రోత్సహించి రైతులు పంట చేతికి వచ్చిన తర్వాత మేము కొనుగోలు చేయలేము అని చేతులెత్తేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రైతులు సాగు చేసే ముందు కొన్ని కంపెనీల వాళ్ళు ప్రతినిధుల ద్వారా బాండ్లు ఇచ్చారు. రైతులను పొగాకు సాగు చేయమని ప్రోత్సహించారు. కొన్నిచోట్ల రైతులకు అవసరమైన పట్టలు, పాకాలు ఇచ్చారన్నారు. ఇప్పుడు కంపెనీలు కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. ఇంకా చాలా గ్రామాల్లో బేల్లు ఇళ్లలో పెట్టుకొని అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కంపెనీల వాళ్ళు జాప్యం వల్ల పొగాకు బెల్లు కుళ్ళిపోయే పరిస్థితి ఉందన్నారు. వర్షాకాలంలో పొగాకు బేల్లు తడిచే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉండే రైతులు ఈ పొగాకును గతంలో సాగు చేయలేదు. అందుకు ఆ పొగాకు బ్లాక్ బర్లీనా, వైట్ బర్లీనా అనే తేడా కూడా చాలామందికి రైతులకు తెలియదన్నారు. రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకును కంపెనీలు కొనాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పశ్చిమ ప్రాంతంలోని రైతాంగం గత ఖరీఫ్, రబీ సీజన్లో నల్లబర్లీ, తెల్లబర్లీ పొగాకు సాగు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా పొగాకు కు అధిక ధర పలుకుతుండటంతో ఈ సంవత్సరం విస్తారంగా సాగు చేశారు. కంపెనీల వారు రైతులు పండించిన పొగాకు ను సక్రమంగా కొనుగోలు చేయడం లేదన్నారు. రైతుల వద్దనే పొగాకు బేల్లు నిల్వ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేయుటకు సిద్ధమైందన్నారు. విధివిధానాలు రూపొందించింది ప్రణాళిక బద్ధంగా కొనుగోలు చేయాలని, తద్వారా గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఆయన వెంట రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీహెచ్ చెన్నయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు దేవండ్ల శ్రీనివాస్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాధం, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సహాయ కార్యదర్శులు వెంకట శివయ్య, నక్కా తిరుపతయ్య, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## డి వడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన చింతమాను వెంకటపతి



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతమాను వెంకటపతి బుధవారం నాడు తిరుపతి జిల్లా దక్కిలి మండలం డి.వడ్డిపల్లి లో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల హైస్కూల్ ను సందర్శించారు అనంతరం కొత్తగా వచ్చినటువంటి హెడ్మాస్టర్ శ్రీనివాసకుమారి తో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం బుక్స్ యూనిఫాం ముఖ్యమైన అంశాల గురించి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఉచిత విద్యతో పాటు బుక్స్, యూనిఫామ్స్ అందిస్తుందని తెలియజేశారు. విద్యతోపాటు పౌష్టికాహారం మధ్యాహ్న భోజనం వసతులు కల్పిస్తుంది అని అదేవిధంగా పిల్లలకు ప్రతి ఒక్కరికి కూడా తల్లికి వందనం పథకం తరుపున ప్రభుత్వం ప్రతి ఒక్క విద్యార్థులకు 13000 రూపాయలు ఇస్తుందని తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఈ సందర్భంగా కోరారు స్కూల్ సిబ్బంది హెడ్మాస్టర్ శ్రీనివాస కుమారి,షేక్ అబిద్, సివి రమణయ్య, మారియా ప్రసన్న, ఎస్సార్ దాసు, వి భార్గవి తదితరులు ఉన్నారు.

## నూతన కార్యవర్గం ఎంపిక వేణుగోపాల్



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: పాలకొల్లు పట్టణంలో వాసవి ఆర్యవైశ్య సంఘం పాలకొల్లు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో అంతర్భాగంగా జరిగిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలిగా పాలకొల్లు సమీపంలోని



భీమలాపురం గ్రామ వాస్తవ్యురాలైన "కొత్త కనక రత్నమాల "కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారీ నీటిపారుదల జల వనరుల శాఖామాత్యులైన నిమ్మల రామానాయుడు స్వహస్తాలతో విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఆర్యవైశ్య ముద్దుబిడ్డ పాలకొల్లు మాజీ శాసన సభ్యురాలు బంగారు ఉషారాణి సమక్షంలో నియామక పత్రాన్ని అందజేయడం జరిగినది .ఆ తదనంతరం పాలకొల్లు శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం సూచన మేరకు మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు నన్ను అనగా మీ గుడివాడ వేణుగోపాల్ ను రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు అయిన కొత్త కనక రత్నమాల ని సత్కరించినారు. ఆ తదుపరి గౌరవ మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు ని , ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీ డూండీ రాకేష్ ని మన పొట్టి శ్రీరాములు పరిరక్షణ సమితి ఇరువురిని సత్కరించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి నుదురుపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్.



నంద్యాల రిపోర్టర్/మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు బుధవారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 20 మంది లబ్ధిదారులకు 17 లక్షల రూపాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత రెండు రోజులతో పాటు ఈరోజుతో కలుపుకొని దాదాపు నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 37 లక్షల 50 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు . ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఏవోను కలిసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి. నాగేంద్ర...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): కర్నూల్ కలెక్టరేట్ ఏవో గా బాధ్యతలు స్వీకరించిన శివరాముడు ను వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సి. నాగేంద్ర బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కర్నూల్ కలెక్టరేట్లో కలిశారు. ఈ సందర్భంగా ఏవో శివరాముడును శాలువా పూలమాలతో ఆయన సత్కరించారు. జిల్లాలో ఉండే రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను, వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని తెలియజేసినట్లు తెలిపారు. అందుకు సానుకూలంగా ఏవో శివరాముడు రెవెన్యూ ఉద్యోగుల, విఆర్వోల సమస్యల పరిష్కరిస్తామని తెలియజేసినట్లు వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సి. నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూరి బాబు, కోశాధికారి సోమన్న మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్

### హామీలు అమలు చేయకుండానే చేసినట్లు ప్రచారాన్ని ప్రజలు ప్రశ్నించండి

### గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్‌రాణిజి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి పార్టీలు ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇచ్చిన తల్లికి వందనం హామీని నెరవేర్చుచున్నట్లు ఇచ్చిన ప్రకటన లోపభూయిష్టంగాను, ప్రజలను మోసం చేసేది గాను ఉన్నది. ఈ ప్రచారాన్ని ప్రజలు ప్రశ్నించండని గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి ప్రజలకు పిలుపునిచ్చారు. కుటుంబంలోని ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ఏ విధమైన మినహాయింపులు లేకుండా 15000/- రూపాయలు ఒక్కొక్కరికి ఇస్తామని వాగ్దానం చేసి తీరా అమలులోకి వచ్చేవరకు 13వేల రూపాయలను మాత్రమే ఇవ్వటం దగా చేయడం తప్ప మరేమీ కాదు. గతంలో వైసిపి ప్రభుత్వం మినహాయించినట్లు మేము ఆ తప్పు చేయమని అని విమర్శించిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇప్పుడు అదే మినహాయింపును కొనసాగించడం అంటే ఇది మోసం కదా? దీనిని ప్రజలు కండించాలి అంతేగాక తల్లికి వందనం అమలుకుఇప్పుడుఅనేకకండిషన్లుపెట్టారు. ఎన్నికలలో అలాంటివి ఏమి చెప్పకుండా స్కూల్ కి వెళ్లే ప్రతి ఒక్క విద్యార్థిని - విద్యార్థికి దీనిని అమలు చేస్తాము అన్నారు. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రతి విద్యార్థిని - విద్యార్థికి 15000/- రూపాయలు ఎందుకు అమలు చేయలేదు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు 20/-వేల రూపాయలు ప్రతి సంవత్సరం అందిస్తాము అని చేసిన వాగ్దానం ఇప్పుడు అమలులోకి వచ్చేసరికి 14000/-రూ మాత్రమే ఇస్తామనటం,కేంద్ర ప్రభుత్వం మూడు విడతలుగా ఇచ్చే 6000/- రూపాయలతో కలిపి 20,000/-రూ అని ఇప్పుడుఅనటంమోసపూరితం కదా? నిరుద్యోగులకునెలకు 3,000/-రూపాయలుఇస్తామన్న వాగ్దానాన్ని ఏమి చేసారు అనిగుర్తుచేస్తున్నాము. గత సంవత్సరం నెలకు 3,000/- రూపాయలు చొప్పున36,000/- రూపాయిలతో పాటు ప్రస్తుత సంవత్సరం నెలకు 3000/-రూ " చొప్పున వెంటనే ప్రతి నిరుద్యోగికి చెల్లించాలి. వాలంటీర్లకు ఎన్నికల సమయంలోవాగ్దానం మేరకు వాలంటీర్వ్యవస్థనుకొనసాగించటంతో పాటు ప్రతి వాలంటీర్ కు బకాయి పడిన 12 నెలలు వేతనాన్ని 12 నెలలకు 1,20,000 తో పాటు ఇకనుండి నెలకు పదివేల రూపాయల చొప్పున మీరు వాగ్దానం చేసిన మేరకు ఎప్పుడు చెల్లిస్తారు. అలాగే ఆశా వర్కర్లకు, అంగన్వాడి హెల్పర్లకుటీచర్లకు మీరు చేసిన వాగ్దానం మేరకు పెంచుతామన్నా వేతనాలు ఎప్పుడు అమలు చేసారుమహిళలకు సంబంధించి మరో ముఖ్యమైన పథకం 18 సంవత్సరాల నుండి 59సంవత్సరాల మధ్యన వయసు ఉన్న ప్రతి మహిళకు నెలకు 1500/-రూ " చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు ఇస్తాను అన్న మహిళనిధి పథకం ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. ఇది కూడా సూపర్ సిక్స్ లో భాగమేనా కాదా? అని ప్రశ్నిస్తున్నాను. ఇన్ని హామీలుఒకసంవత్సరం ఎగ్గొట్టటమే గాక అమలు జరుపుతున్న పథకాలు కూడా అత్యంత లోప భూయిష్టంగా ఉన్న ఈ స్థితిలో ప్రశ్నించేవారి నాలుక కత్తిరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేయమని చెప్పారు మేము అడిగిన దానికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. చెప్పని పక్షంలో ఎవరి నాలుక కత్తిరించాలో ప్రజలకు తెలుసు అన్నారు. అంతేకాదు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఏమైందో కాగడా పెట్టి వెతికిన కనిపించడం లేదు. ప్రచార హోరుతో ఊదరగొట్టడం అంటే ప్రజలను మోసం చేయడం తప్ప మరేమీ కాదు. రెడ్ బుక్ రాజ్యాంగం ఈ సంవత్సరకాలంలో నూటికి రెండు వందలు శాతం అమలుచేశారు అని దానికి సంబరాలు చేసుకోమని ఎద్దేవుగా ప్రజలు అంటున్నారు అని తెలిపారు. ఇప్పటికైనా చిత్తశుద్ధినినిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము..

## మహిళలు, దళిత, గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తూనే ఉంటాం : బి సురేష్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 19 (శుభోదయం న్యూస్): మహిళలు దళితులు గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తూనే ఉంటామని సిపిఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి బి సురేష్ డిమాండ్ చేశారుమహిళలపై అత్యాచారాలు, హత్యలను ఖండిస్తూ అనంతపురం లో సంగమేష్ సర్కిల్ నుంచి



కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ దగ్గర విద్యార్థి - ప్రజా సంఘాల ఐక్యవేది ఆధ్వర్యంలో మహాధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలి, మహా ధర్నాకు ప్రజా సంఘాల నాయకుల తోపాటు, విద్యార్థి, యువజన, మహిళా నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని రాష్ట్రంలో దళిత, మైనర్ బాలికల మీద జరిగిన అత్యాచార, హత్య ఘటనలో, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో మహిళలు, దళిత, గిరిజనుల మీద జరుగుతున్న దాడులను హత్యలను ఖండిస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ మహాధర్నాను విజయవంతం చేయడం జరిగింది. అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ గారికి, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గారికి వినతి పత్రం ఇస్తూ సమస్య తీవ్రతను వివరించడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని సమస్యను పరిష్కరిస్తూ నిందితులను కఠినంగా శిక్షిస్తూ, బాధితులకు చేయూతనివ్వాలని ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.దాడులకు, అత్యాచారాలకు, హత్యలకు కారుకులైన నిందితుల ను కఠినంగా శిక్షించాలి. అత్యాచారాలకు కారణమవుతున్న అశ్లీల చిత్రాలు, నెట్ కంటెంట్లను, పాశ్చాత్య విష సంస్కృతిని వెంటనే నిషేధించాలి. ప్రభుత్వం వెంటనే మద్యం నిషేధాన్ని ప్రకటించి అమలు చేయాలి.బాధిత కుటుంబాలకు తక్షణ సహాయ అర్థం ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం అందించాలి బాధ్యత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి ప్రభుత్వం వెంటనే వారికి పది ఎకరాల వ్యవసాయ సాగు భూమిని కేటాయించాలి. ఇంటి స్థలం పక్కా గృహం మంజూరు చేయాలి.పై డిమాండ్లను ప్రభుత్వం వెంటనే చేయాలని మహిళలకు రక్షణ కల్పించాలని విద్యార్థి ప్రజా సంఘాల ఐక్యవేది ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఐ ఎఫ్ టు యుజిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సాకే హరి, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు మొండి వెంకటేష్, సామాజిక న్యాయ వేదిక జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, పౌరస హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, ప్రజా కళామండలి నాయకులు విజయ్, బీసీ యువసేన నాయకులు చంద్రచర్ల హరి, జిల్లా అధ్యక్షులు నాగరాజు, సహాయ కార్యదర్శి పీ. కిష్ట పట్టణ పేదల సంఘం నగర అధ్యక్షుడు వీరనారప్ప.,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కొడవండ్ల నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు చెన్నకేశవులు, రాష్ట్ర అధ్యక్షులు టీ.బి.రామన్న. హరి,పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి బండారు శంకర్, ఉదయ్, నాయకులు తేజ , దావీదు , కుమార్ నాగరాజు సాంబ రఘునాథ్ రెడ్డి, జిలాన్, సత్తార్ , ఓబులమ్మ, దాదు బి , నాగరత్నమ్మ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## వృద్ధులకు బిజెపి వరం ఉచిత ఆరోగ్య భీమా మంజూరు : వడ్డే రమేష్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 19 (శుభోదయం న్యూస్) : 70 సంవత్సరాలు పై పైబడిన వృద్ధులకు కేంద్ర ప్రభుత్వం ఉచిత ఆరోగ్య భీమాను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని బిజెపి నాయకుడు వడ్డే రమేష్ అన్నారు బుధవారం అవగాహకార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం పాత గుంతకల్ అంకాలమ్మ గుడి దేవాలయంలో నిర్వహించడం జరిగింది భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఉచిత భీమా సౌకర్యం ఈ పథకాన్ని 2018 లో ప్రవేశపెట్టినారు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పేద ప్రజలు ఎవ్వరు కూడా అనారోగ్యంతో బాధపడకూడదు వారు నిత్సాహంగా ఉండకూడదు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో 56 కోట్ల మంది దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా 1.56 లక్షలమంది లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారు పేద ప్రజలు అనారోగ్యానికి లక్షలు ఖర్చు పెట్టలేని పరిస్థితులలో ఊహించిన వ్యాధులతో క్యాన్సర్, గుండె వ్యాధి శాస్త్ర చికిత్స, కాలేయం ఇలా కొన్ని శాస్త్ర చికిత్సలకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పేరుతో పేద ప్రజలకు మరుగైన వైద్య సేవలు అందిస్తుంది ప్రతి ఒక్కరు 70 ఏళ్లు పైబడినటువంటి వృద్ధులు ఎవరి వారి సచివాలయాల్లో వారు అప్లై చేసుకోవచ్చు ప్రతి ఒక్కరూ ఈ కార్డుని పొందండి ప్రభుత్వ ఉద్యోగులు ఎవరికైతే పెన్షన్ వస్తుందో వారు మాత్రం అనహర్తులు ప్రతి ఒక్కరు యొక్క ఆయుష్మాన్ కార్డ్ ఉచిత హెల్త్ భీమాని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భారతీయ జనతా పార్టీ పట్టణ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిమి రామాంజనేయులు ఏడవ వార్డు సచివాలయం ఏఎన్ఎం అయిషా ఆశా వర్కర్ గౌరీ ఏడో వార్డ్ ఉన్నటువంటి ప్రజలందరూ పాల్గొన్నారు.

## ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలరోజుల పాటు ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 19 (శుభోదయం న్యూస్): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గత నెల 21వ తేదీ నుండి బుధవారం జూన్ బుధవారం వరకు నెలరోజులపాటు ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవాన్ని ప్రతిరోజు నిర్వహించారు ఈ




సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య విద్యార్థులను అధ్యాపకులను ఈ సందర్భంగా అభినందించారు యోగాతో ఆరోగ్యం ఉంటుందని ప్రతిరోజు విద్యార్థులు యోగ అభ్యసించాలని ఆయన కోరారు.

## తల్లికి వందనం పథకం కాదు తల్లులను వంచన చేసిన పథకం : మల్లెల ప్రసాద్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 19 (శుభోదయం న్యూస్) : కూటమి ప్రభుత్వం కాస్త కోతల ప్రభుత్వంగా మారిందనీ తల్లికి వందనం అమలలో తేటతెల్లమైంది. పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ ఆరోపించారు బుధవారం రాయదుర్గం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూకూటమి ప్రభుత్వ హామీలు చూస్తే కోటలు దాటాయి అమలులో మాత్రం గడపలు దాటలేకపోతున్నాయి.ఇది తల్లికి వందనం పథకం కాదు తల్లులను వంచన చేసిన పథకం. నీకు 15 వేలు నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ నాడు ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టి నేడు 13వేలతో సరిపెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు జమ చేస్తానని చెప్పి తల్లులను వంచనకు గురి చేయడంలో వైకాపా, కూటమి ప్రభుత్వాలు దొందు దొందునే.కేంద్ర ప్రభుత్వం దేశంలోని పాఠశాలలో చదివే విద్యార్థులు సంఖ్యను యూడైస్ కోడ్ రూపంలో రాష్ట్రాల వారీగా పాఠశాల విద్యార్థుల సంఖ్యను అధికారికంగా మెయింటైన్ చేయడం జరుగుతుందని.అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య 87 లక్షల 41 వేల 885 అని వెబ్ సైట్ గణాంకాలు చెబుతున్నాయనీ కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 67 లక్షల 27 వేల 164 అని ప్రకటన చేసి వారికి కేవలం 8,745 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేయడం దారుణమని అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యూడైస్ కోడ్ చూపుతున్న అధికారిక లెక్కల ప్రకారం చూస్తే రాష్ట్రంలో ఇంకా 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 87 లక్షల 41 వేల 885 విద్యార్థులకు కేటాయించాల్సిన 13 లక్షల 112 వేల కోట్ల రూపాయలు విడుదల తమ తప్పును ఒప్పుకోవాలని..రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు లెక్కల వల్ల అర్హత ఉండి కూడా అర్హతను కోల్పోతున్న మిగిలిన 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని కోరారు. లేని పక్షం లో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకరం చుడుతామని ఈ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం,ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నారాయణ, భాష్యం విద్యా సంస్థలను వెంటనే సీజ్ చేయాలి - ఏబీవీపీ



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 19 (శుభోదయం న్యూస్) : ప్రభుత్వ నీ బంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న నారాయణ భాష్యం విద్యాసంస్థల వెంటనే సీజ్ చేయాలని ఏబీవీపీ గుంతకల్ శాఖా నాయకులు డిమాండ్ చేశారు బుధవారం నారాయణ జూనియర్ కాలేజ్,



మరియు భాష్యం స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా కళాశాల, స్కూల్ ఆవరణంలో పుస్తకాల, యూనిఫామ్ పేరుతో వస్త్రాల వ్యాపారాన్ని ఏబీవీపీఆధ్వర్యంలో నాయకుల అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీఅనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్ మాట్లాడుతూ విద్యార్థుల నుండి వచ్చేటువంటి చిల్లర పైసలకు ఆశపడి ఈ విధంగా పుస్తకాలు, వస్త్రాలు వ్యాపారం చేస్తూ నారాయణ, భాష్యం అంటే ఈరోజు వ్యాపార కేంద్రాలుగా మార్చేటువంటి దౌర్భాగ్య స్థితి నారాయణ భాష్యం విద్యాసంస్థలకు ఏర్పడిందని ఇది సిగ్గుచేటునిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఈ నారాయణ,భాష్యం విద్యాసంస్థలపై, ఇతర విద్యా సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏబీవీపీ పెద్ద ఎత్తున ఆందోళనలు, చేపడతామని హెచ్చరించడంజరిగింది ఈ కార్యక్రమంలో ఏబీవీపీగుంతకల్లు నగర సహాయ కార్యదర్శి వంశీ, కళ్యాణ్ కుమార్, నగర ఉపాధ్యక్షులు వసీంఖాన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండులో సెల్ ఫోన్లు చోరీ



(శుభోదయం న్యూస్), బిట్రగుంట: బోగోలు మండలంకప్పరాళ్లతిప్పజాతీయ రహదారికూడలివద్దనిద్రిస్తున్న నంద్యాలజిల్లాడోన్ మండలానికి చెందినసిద్దయ్య,శివలింగంఅనేవ్యక్తులవద్దనుండిగుర్తు తెలియనివ్యక్తులు90వేలు విలువచేసేరెండుసెల్ ఫోనులనుతస్కరించారు. బాధితులకథనంమేరకునంద్యాల జిల్లానుండిలారీలోప్రభుత్వ పాఠశాలలకుసంబంధించినపిల్లలయూనిఫారాలు,బూట్లు పాఠశాలలకుసరఫరాచేస్తూ మంగళవారంరాత్రిసమయానికి కప్పరాళ్ళతిప్ప బస్టాండుకు చేరుకున్నారు.రాత్రిసమయం కావడంతోఅక్కడనిద్రించితెల్లవారి అల్లూరుమండలానికివెళ్లాలని లారీవద్దనేనిద్రకుఉపక్రమించారు. అర్ధరాత్రిసమయంలోగుర్తు తెలియనిదొంగలు40వేలు50వేలు విలువగలరెండుసెల్ ఫోనులను దొంగలించుకునివెళ్లారు. ఈమేరకుసమీపంలోనిబిట్రగుంటపోలీసుస్టేషన్లోఫిర్యాదుచేశామని బాధితులుతెలిపారు.

## బీరుబాటిల్ తోదాడి



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలుమేజర్ పంచాయితీకుమ్మరవీధిలో నివాసముంటున్నసుబ్రహ్మణ్యంరవికుమార్(33)నుఅదేప్రాంతానికి చెందినసింగారంఅంతోని బీరుబాటిల్ తోతలపైకొట్టితీవ్రంగా గాయపరిచాడు.మంగళవారం రాత్రి ఇద్దరూకలిసిమద్యం సేవిస్తున్నసమయంలోమాటమాట పెరిగిబీరుబాటిల్తోదాడిచేసినట్లు తెలిసింది.గాయపడ్డరవికుమార్ కావలిఏరియావైద్యశాలలోచికిత్స పొందుతున్నాడు.ఇటీవలఅదే ప్రాంతానికిచెందినయువకుడు కత్తిపోటుకుగురైనసంఘటన మరువకముందేమరలా ఈసంఘటనజరగడంపట్ల ఆప్రాంతవాసులుఆందోళన చెందుతున్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుతోనే పశ్చిమ ప్రాంతానికి సాగు నీరు

**తీగలేరుతోనే సస్యశ్యామలం**

**రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్**

**పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు**



యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుతోనే పశ్చిమ ప్రాంతానికి సాగు నీరు అందుతుందని, ప్రభుత్వం తీగలేరు కాలువకు నిధులు మంజూరు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. బుధవారం పుల్లలు చెరువు మండలంలోని చాపలమడుగు గ్రామంలోని తీరలేరు కాలువ కోసం పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా మెట్ట ప్రాంతంలో చాలా దయనీయమైన పరిస్థితుల్లో రైతాంగం వ్యవసాయం చేస్తున్నారన్నారు. కనీసం పశువులకు కూడా సాగునీరు సక్రమంగా అందే పరిస్థితి లేదన్నారు. పది పదిహేను సంవత్సరాల నుండి పెంచినటువంటి బత్తాయి నెమ్మ తదితర ఉద్యాన పంటలు ఎప్పుడు మాడిపోతాయో తెలియనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. వందలాదిమంది ఈ ప్రాంత ప్రజలు వలసలు నిత్య కృత్యంగా మారాయి. ఈ ప్రాంతంలో గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు పూల సుబ్బయ్య గారి నేతృత్వాన కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసిందన్నారు. ఈ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం నుంచి నీరు వస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. కరువు బారిన పడిన ప్రజలను ఆదుకునే మార్గం వెలుగొండ ప్రాజెక్టు ఒక్కటేనని ఆనాడు అసెంబ్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటనలో వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది నేనే, ఈ ప్రాజెక్టును కూడా నేనే పూర్తి చేస్తానని చెప్పారు. ఎప్పటికీ పూర్తి చేస్తారో సమాధానం లేదు. ఈ ప్రాంతం కరువు సీమగా మారిపోయింది అన్నారు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం ప్రజలను మభ్యపెడుతున్నారే తప్ప అభివృద్ధి చేయడం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రాజెక్టు ఒక అడుగు కూడా ముందుకు వెళ్లలేదని అన్నారు. ఎర్రనపాలెం మండలం వీరాయిపాలెం దగ్గర నిలిచిపోయిన తీగలేరు కాలువను ప్రారంభించి పొలలచెరువు మండలం వరకు పొడిగించాలని అన్నారు. వ్యవసాయం చేయాలంటే మన ప్రాంతంలో ప్రతిరోజు జనసేన గండంగా మారిందని అన్నారు. నిమ్మ, బత్తాయి వగైరా పంటలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు. భూగర్భ జలాలు పడిపోయి వేయి అడుగులేసిన నీళ్లు పడటం లేదన్నారు. పంటను వదులుకోలేక ఒక్కొక్క రైతు మూడు నుంచి ఐదు బోర్లు వేసిన నీళ్లు పడటం లేదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీగ తీగలేరు ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో సర్వే నిర్వహించారని, ఇప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. యర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు తీగలపై సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. తీగలేరు కాలువ వస్తే ఈ ప్రాంతంలో రైతులతో పాటు తాగునీరు సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందన్నారు. పులచెరువు మండలంలోని అన్ని చెరువులకు అనుసంధానం చేయాలని అన్నారు. కరువు కాటకాల నుండి విముక్తి చెందే విధంగా పాలకులు పనిచేయాలని అన్నారు. పోస్ట్ కార్డుల ఉద్యమంలో రైతులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో మద్దతు పలుకుతున్నారని అన్నారు. తీగలేరు కాలువకు 2017లో సర్వే పూర్తి అయినా ఇంతవరకు పనులు ప్రారంభించలేదన్నారు. యర్రగొండపాలెం మండలంలోని వీరాయిపాలెం దగ్గర కాలువ ఆగిపోయిందన్నారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన సమితి ఆధ్వర్యంలో తీగలేరు సాధించే వరకు అన్ని ప్రజలను కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని చెప్పారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ కార్డులను వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు గోపవరపు వెంకట గురునాథం, కొర్లగుంట జానకి రఘు, టి సి హెచ్ చెన్నయ్య, దేవుండ్ల శ్రీనివాస్, బాణాల రామయ్య, కుందూరు కోటిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, మన్నె సాంబశివరావు, పారా వెంకటనారాయణ, ప్రజానాట్యమండి గాయకులు గుంటూరు శ్రీనివాసరావు చారి చింతలచెరువు రాములు జి వెంకటేశ్వర్లు, చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, సంపతి చిన్న ఓబయ్య, దూదేకుల మస్తాన్ , సంపత్ పెద్ద ఓబయ్య బసవయ్య , నారాయణ రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ యూనిట్స్ పంపిణీ



**(శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అగ్రికల్చర్ యూనిట్స్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి , పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తో కలిసి పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర బాబు .**

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

**రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్**



శుభోదయం న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం ఆరంభంలోనే ప్రభుత్వ / ప్రైవేటు పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి కూడ “అమ్మకు వందనం” పథకం వర్తింపజేయడం చాలా సంతోషించాల్సిన విషయమని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ ఒక ప్రకటన తెలిపారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని మంచి ఉద్దేశంతో తీసుకొచ్చిన పథకం ఇది అనీ ఆయన అభిప్రాయపడ్డారు. . ప్రతి ఇంట్లో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నా వాళ్ళకి ఈ పథకం వర్తిస్తుందని ఇలాంటి మంచి పథకాన్ని రూపకల్పన చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి , రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి కి డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి , శ్రీమతి పురందేశ్వరి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 67,27,164 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు వారి ఖాతాల్లో 8,745 కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసిందని శంకర్ వివరించారు.. ఈ డబ్బును పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపయోగించుకుంటారని వారి ఉన్నత చదువులకు ఉపయోగపడతాయని ఆయన ఆకాంక్షించారు.. ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాల వలన ఆంధ్రప్రదేశ్ లో రానున్న రోజుల్లో అక్షరాస్యత గణనీయంగా పెరుగుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి ముందు చూపుతో చేసినటువంటి ఈ విద్యాపరమైన కార్యక్రమానికి మిగతా రాష్ట్రాలు కూడా మన రాష్ట్ర ప్రగతి వైపు చూసేలా చేస్తున్నాయని ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్ – తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం రోజున పాలకుర్తి మండలంలోని జి.డి. నగర్ జీఎం ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించిన సామాజిక సంక్షేమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కొత్త రేషన్ కార్డులు ( ఎఫ్ ఎస్ సి ) లను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి



లబ్ధిదారుల సంఖ్య: 35, షాదీ ముబారక్ లబ్ధిదారుల సంఖ్య: 2 మొత్తం పంపిణీ చేయబడిన మొత్తం: ?37,04,292,కొత్తగా మంజూరైన ఫుడ్ సెక్యూరిటీ కార్డు రేషన్ కార్డులు:149ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే మండల అధికారులు ఎంపీడీఓ, ఎమ్మార్వో, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా జన సామాన్యంలో కి చేరుతున్నాయో మరోసారి స్పష్టమైంది. ప్రజల అభ్యున్నతికి అంకితభావంతో పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంభంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా.....

### గడ్డం వివేక్ వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబాసి మల్లేష్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనులు,ఉపాధి శిక్షణ,ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గా బుధవారం రోజున రాష్ట్ర సచివాలయంలో తన ఛాంబర్లో పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గడ్డం వివేక్ వెంకటస్వామి ని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబాసి మల్లేష్.

## వేముల అశోక్ నిర్మిస్తున్న సామాజిక గేయం చిత్రీకరణ

### కరోనా క్రియేషన్స్ ఆధ్వర్యంలో



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): గోదావరిఖని పట్టణం లో కరోనా క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో అమేజింగ్ స్టార్ అశోక్ వేముల నిర్మిస్తున్న ప్రియుడి మోజులో భార్య కుప్పకూలిన భర్త అనే సామాజిక గేయం చిత్రకరిస్తున్నారు, దీని యొక్క కథనం ఇప్పుడు సమాజంలో జరుగుతున్న వంటి కొన్ని సంఘటనలు వేముల అశోక్ కళ్ళకి కట్టినట్టుగా చూపిద్దామని చేస్తున్న ప్రయత్నం. దీంట్లో భాగస్వాములైన గోదావరిఖని గోల్డ్ గుర్రం శ్రీనివాస్ దంపతులు దీనికి ముఖ్య అతిథిలు గా విచ్చేసి వారి చేతుల మీదుగా షూటింగ్ ప్రారంభం జరిగినది.వేముల అశోక్, మానస, అంగడి రమేష్ ముఖ్య పాత్రధారులు గా కెమెరామెన్ శివ, విజయ్ నగనూరి దర్శకత్వంలో ప్రొడక్షన్ మేనేజర్ కోల్లూరి ప్రసాద్, కాస్టింగ్ ఎస్ ఎస్ క్యాస్టింగ్ క్లబ్ శ్రీను, శ్రీకాకుళం మేకప్ ఆర్టిస్ట్ టి అంజిబాబు, మేకప్ అసిస్టెంట్ లక్ష్మణ్ మరియు ఇతర కళాకారులు ఈ చిత్రీకరణలో పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు కొండ్లె రవికుమార్ కుటుంబాన్ని పరామర్శ

### సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చెల్లా శ్రీలత రెడ్డి



కోదాడ, జూన్ 18 (శుభోదయం న్యూస్): కోదాడ పట్టణంలోని శ్రీనివాస నగర్ కాలనీవాసులు బీజేపీ సీనియర్ నాయకులు కోండ్లే రవి కుమార్ మాతృమూర్తి కోండ్లే కనక లక్ష్మీ వారి మృతి పట్ల వారి కుటుంబానికి సంతాపం తెలిపి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చెల్లా శ్రీలత రెడ్డి, కనక లక్ష్మీ లు మాట్లాడుతూ తెలంగాణ తొలి మలి ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని ఎందరికో ఉద్యమ స్ఫూర్తిని నింపిన వీరవనిత కనక లక్ష్మి అని అన్నారు.తన జీవన పయనంలో చివరి వరకు ఇతరులకు సహాయకారిగా ఉంటూ ఎందరికో విద్యాదానం చేసిన మహనీయురాలు అని అన్నారు. తెలంగాణ ఉద్యమస్ఫూర్తి నింపటంలో వారు ఎప్పుడూ ముందుండేవారిని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్, కోండ్లే చంద్రకళ, ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, ఓరుగంటి పురుషోత్తం, జల్లా జనార్ధన్ రావు, పైడిమర్రి సతీష్, వెంకటేష్, నాగేంద్ర చారి, యాదా కిరణ్, కనుమర్లపూడి శ్రీహరి, కుక్కడపు వెంకటేశ్వరరావు, మోతుకూరి సత్యనారాయణ చారి,కొదుమూరి ఈశ్వరరావు, మోతుకూరి నాగమణి పత్తి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ఎర్నేని ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మ దిన వేడుకలు

### భవిష్యత్తులో ఎమ్మెల్యే పద్మావతి ఉన్నత పదవులు చేపట్టాలి : మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు




కోదాడ, జూన్ 18 (శుభోదయం న్యూస్): కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తోనే సాధ్యం అని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం లోని శకుంతల థియేటర్ సెంటర్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు అభివృద్దే ఆశయంగా,నియోజక వర్గ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న నాయకురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. వేల కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కు అండగా ఉంటామన్నారు. ప్రజల సంక్షేమం కోసం అన్నింటినీ త్యాగం చేసి నిరంతరం ప్రజల కోసం తపిస్తున్న నాయకులు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు అన్నారు ఎమ్మెల్యే పద్మావతి భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్లు, కాజా, మైనుదీన్, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, ఆవుల రామారావు, కారింగుల అంజన్ గౌడ్, గంధం పాండు, రాయపూడి వెంకటనారాయణ, ముస్తఫా, చందు నాగేశ్వరరావు, నెమ్మాది ప్రకాష్, దేవమణి, రహీం, శత్రుజ్ఞ, ఖాజా గౌడ్, కర్రీ సుబ్బారావు, సుధాకర్, సయ్యద్ బాబా, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షున్ని సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డిని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంత్ గౌడ్, దేశపాక కృష్ణస్వామి, బొడిగెసుదర్శన్, దంతూరి లక్ష్మయ్య గౌడ్, పి రాజయ్య, గొలనుకొండ బాలరాజు, దంతూరి గోపి గౌడ్, సౌటా వెంకటేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రధాన కార్యదర్శిగా లోడే లింగాస్వామి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన వర్కట్పల్లి గ్రామానికి చెందిన లోడే లింగస్వామి నిన్న జరిగిన పార్టీ వికసిత్ భారత్ కార్యశాల సమావేశంలో వలిగొండ మండలానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ వలిగొండ మండల ప్రధాన కార్యదర్శిగా లోడే లింగస్వామిగౌడ్ ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా లోడే లింగస్వామిగౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ కి,అదే విధంగా మండలంలోని జిల్లా,మండల నాయకులకు,పార్టీ సీనియర్ నాయకులకు,బూత్ అధ్యక్షులకు,కార్యకర్త బంధువులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ చిట్టెడ్డి




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లశంకుస్థాపన కు,మాజీ ఎంపీపీ చిట్టెడ్డి జనార్దన్ రెడ్డి ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్,బండారు నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు జినకల దానయ్య, చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీ లు బైకానిముత్యాలు, చంద్రయ్య, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెంబాల శంకర్, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్,ఆవుల సత్యనారాయణ, కసిర బోయిన నరసింహ, పెద్దిటి రంగారెడ్డి, చిలుకమర్రి బ్రహ్మచారి నరసింహ చారి,పిట్టల సుధాకర్,కళ్లెం కైలాసం, చిలకమర్రి నరసింహ చారి, గ్రామ కార్యదర్శి రమేష్ వెలిమినేటి యాదగిరి, వెలిమినేట్ శీను,తదితరులు పాల్గొన్నారు,

## వావిలాల గ్రామంలో 40 లక్షల నిధులతో ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవం

### ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, నియోజకవర్గం ఇంచార్జ్ – భాస్కర్, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం వావిలాల గ్రామంలో 40 లక్షల రూపాయలతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య




అతిథిగా అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ నవనీత రెడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామస్తులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం




తెలంగాణా స్టేట్ బ్యూరో – దొ మ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) జూన్ 18: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆరోగ్య భారతే లక్ష్యంగా కృషి చేస్తున్న ఇంటర్నేషనల్ యోగ ట్రైనర్ నారాయణ వారి బృందాన్ని, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ అభినందించారు. బుధవారం కంటోన్మెంట్ ఇంపీరియల్ గార్డెన్ లో ఆరోగ్య భారత్ యోగా బ్రోచర్ ను మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగా ట్రైనర్ నారాయణ మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 1 నుండి 22 వరకు




నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగ వేడుకల్లో భాగంగా తాము ఆన్ లైన్ యోగా కేంద్రాన్ని ఎంచుకొని ప్రతిరోజు రెండు గంటలు వ్యాయామ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈనెల 21న జరిగే యోగ ప్రదర్శనలో లక్ష మందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్కరు ఒక రూపాయితో రిజిస్ట్రేషన్ చేసుకొని వచ్చిన అమౌంట్ ను ఆర్మీకి విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ వ్యాయామం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్, కార్పొరేటర్ కొంత దీపిక, ఆరోగ్య భారత్ ప్రెసిడెంట్ శివ దుర్గ ప్రసాద్, డైరెక్టర్లు చింతమహా నాగరాజు, ఇల్లందు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ మినీ ట్యాంక్ బండ్ చెరువు శుద్ధి రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మినీ ట్యాంక్ బండ్ చెరువుగా గుర్తించిన మల్కాపూర్ చెరువును రామగుండం నగర



పాలక సంస్థ అద్వర్యంలో శుద్ధి చేశారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది,స్వశక్తి మహిళలు కలసి చెరువులో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. యంత్రాల సహాయంతో పూడిక తొలగించే పని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మెప్మా టి ఎం సి మౌనిక ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , సి ఓ లు, ఆర్ పిలు ,స్వశక్తి మహిళలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావ్ పూలే స్మృతి సమితి ఆధ్వర్యంలో.....

# ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతిభావంతుకు బహుమతులు

హైదరాబాద్, శుభోదయం న్యూస్: ఓ గొప్ప అవకాసం మీ అందరి కోసం !తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివి, విజయవంతంగా ఉత్తీర్ణులైన ప్రతిభావంతులైన విద్యార్థులందరికీ మహాత్మా జ్యోతిరావ్ పూలే స్మృతి సమితి తరపున గత రెండు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న విధంగా ఈ సారి కూడా మెరిటోరియస్ అవార్డులు, నగదు బహుమతులు అందించబోతున్నాము !మన యువతలో ప్రతిభను గుర్తించడానికి , ప్రోత్సహించడానికి , వారి భవిష్యత్తుకు ఉత్తేజాన్ని కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రతివార్షికంగా నిర్వహిస్తున్నాము.ఈ అవార్డులు పొందే విద్యార్థులకు ఇది ఒక గౌరవంగా , గుర్తింపుగా ఉంటుంది.మీరు కూడా ఈ అవార్డుల కోసం దరఖాస్తు చేసి , మిమ్మల్ని మరియు మీ తల్లిదండ్రులను గర్వపడేలా చేసుకోండి !ఇందుకు సంబంధించి , విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము.మీరు 10వ తరగతి పాసైన విద్యార్థి అయితే , తప్పక ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి !మీ దరఖాస్తును జూన్ 25, 2025 లోపు మాకు పంపించాలి.మీ దరఖాస్తులను ఈమెయిల్ ద్వారా కూడా పంపొచ్చు : లాగే , తక్కువ సమయంలోనే ఈ కార్యక్రమానికి సంబంధించిన తేదీ , సమయం , ప్రదేశం తెలియజేస్తాము.ఈ కార్యక్రమానికి మీరు మరియు మీ కుటుంబ సభ్యులు హాజరు కావచ్చు.ఇదే మీకు ఒక మంచి గుర్తింపు , మంచి అవకాశం కావొచ్చు !అందుకే , ఇక ఆలస్యం చేయకండి , ఇప్పుడే మీ దరఖాస్తును మాకు పంపండి !మీరు కూడా ఈ మెరిట్ అవార్డుల కోసం ఎంపిక కావచ్చు !మరిన్ని వివరాల కోసం సంప్రదించండి :నా ఫోన్ నెంబర్ : 9246521921ఈమెయిల్ : మీ శ్రేయోభిలాషి ,సతీష్ ముడిగొండ మహాత్మా జ్యోతిరావ్ పూలే స్మృతి సమితి."

## వార్షిక తనిఖీ లలో భాగంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ తనిఖీ



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్ -18: ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు పుష్పగుచ్చ లను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు. రాత్రి వేళల్లో వాహనతనిఖీలు ముమ్మరం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హాట్ స్పాట్లను గుర్తించి ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారుల తో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సీపీ సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అలాగే పెద్దపల్లి సీఐ ఆఫీస్ తనిఖీ లో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నేరా పరిశోధన దర్యాప్తు లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాలు నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్.ఐ లక్ష్మణ్ రావు తో పాటు, సిసి హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయ భేటీ




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్ -18: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ అధ్యక్షతన పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో పోలీసు శాఖ సహకారంతో 3478 కేసులు పరిష్కారం కావడం గర్వకారణమని, అందుకు సహకరించిన ప్రాసిక్యూటర్లను ప్రత్యేకంగా అభినందించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ఎక్కడైనా సమన్వయ లోపం ఉంటే దాన్ని పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు.రానున్న అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశంలో ప్రాసిక్యూటర్లు కూడా భాగస్వాములు కావాలని, పోలీస్ అధికారులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, సీసీఆర్బి ఏసీపీ జి. విజయ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఫర్ ప్రాసిక్యూషన్ డి. శరత్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. శ్రీరాములు, అదనపు పీపీలు ఏ. రాములు, గౌరు రాజిరెడ్డి, పి. కుమారస్వామి, కె. జాన్సీ, అలాగే ఏపీపీలు గాయత్రి, జి. వీరాస్వామి, ఏ. రంజిత్ కుమార్, ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ లో ఏసీబీ వలలో విద్యుత్ శాఖ జిల్లా అధికారి

:రాష్ట్రంలో ఏసీబీ అధికారులు దూకుడు పెంచారు. ఒక్కొక్కరిగా ట్రాప్ చేస్తూ అవినీతి తిమింగాళాలకు దడ పుట్టిస్తున్నారు. బుధవారం ఉదయం లంచాలకు మరిగిన అవినీతి అధికారిని ట్రాప్ చేసి పట్టుకున్నారు అధికారులు. మహబూబాబాద్ జిల్లాలో అవినీతికి పాల్పడుతున్న విద్యుత్ అధికారిని అదుపులోకి తీసుకున్నారు. హస్తినాపురం కాలనీలో విద్యుత్ అధికారి %ు%.నరేష్ ఏసీబీ ట్రాప్ లో చిక్కుకున్నాడు. 80 వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు నరేష్. దీంతో నరేష్ ఇంట్లో ఏసీబీ సోదాలు కొనసాగుతునాయి. ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్ ను లంచం డిమాండ్ చేయడంతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. ఫిర్యాదు మేరకు నిఘా ఉంచి లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్నారు. నరేష్ పట్టుబడటంతో అతని ఇంట్లో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు. లంచానికి మరిగి అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు వచ్చిన సమాచారంతో ఇంట్లో పలు డాక్యుమెంట్లు, ఆస్తుల వివరాలను తనిఖీ చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## అంగవైకల్యం అనేది భగవంతుడు ఇచ్చిన ప్రసాదం...

### దివ్యాంగులు దేనిలో తీసుపోరని తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని వెల్లడి..

### దివ్యాంగుల కోసం స్నేహ సొసైటీ చేపట్టిన

### వికలాంగుల బడిబాట కార్యక్రమం మరువలేనిది... అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...

అంగవైకల్యం అనేది కూడా భగవంతుడు ఇచ్చిన ప్రసాధమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు... దివ్యాంగులు దేనిలో తీసుపోరని తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని సూచించారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమం ఉన్నతి కోసం కృషి చేస్తున్నయని వారు తెలిపారు... దివ్యాంగుల కోసం స్నేహ సొసైటీ చేపట్టిన వికలాంగుల బడిబాట కార్యక్రమం మరువలేనిదని వారు అన్నారు.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడీలో గల న్యూ అంబేద్కర్ భవన్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాల ఆధ్వర్యంలో వికలాంగుల బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగవైకల్యం అనేది భగవంతునిచ్చిన ఒక ప్రసాదంగా స్వీకరించాలన్నారు.. అలాగే తల్లిదండ్రులు సైతం నిరుత్సాహపడకుండా పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు.. అంగవైకల్యం ఉన్నప్పటికీ ప్రపంచ స్థాయిలో సైతం దివ్యాంగులు రాణించి చరిత్రను సృష్టించారన్నారు.. దివ్యాంగుల ఉన్నతి కోసం మనిషికి కావాల్సింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ తో పాటు అన్ని రంగాల్లో ముందస్తు అవకాశం కల్పిస్తున్నారన్నారు.. అవకాశాలను సద్వినియోగం చేసుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.. అలాగే దివ్యాంగుల ఉన్నతి కోసం బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి పెన్షన్లు అందే విధంగా స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి మరియు స్నేహ సొసైటీ సిబ్బందిని అభినందించారు.. అనంతరం శాలువలతో అర్బన్ ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు... ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ ఐసిడిఏ సిడిపిఓ సౌందర్య, వైద్యులు, మరియు తాటి వీరేశం గుప్తా, బాబా గౌడ్, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు..

## సమాజం మార్పు చెందాలంటే చదువుతోనే సాధ్యం..

### - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.

సమాజం మార్పు చెందాలంటే చదువుతోనే సాధ్యమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిఅన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎం ఏ ఎల్ డీ ప్రభుత్వం జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్, ప్రభుత్వం బాలికల కళాశాల నందు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో 991 మార్కులు సాధించిన విద్యార్థిని సంధ్యను ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువా కప్పు ఘనంగా సత్కరించారు. 991 మార్కులు సాధించిన విద్యార్థికి ఎమ్మెల్యే సమక్షంలో మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు జీ. వేణుగోపాల్ ఆ విద్యార్థికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం, ప్రోత్సాహకం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయడానికి తప్పకుండా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రైవేట్ కళాశాలలో దీటుగా ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ కార్పొరేటర్ కళాశాలకు దీటుగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి గద్వాల ప్రాంతానికి మీ కళాశాలకు మీ తల్లిదండ్రులకు మీ గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. కళాశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకట రాములు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నోడల్ ఆఫీసర్ హృదయ రాజ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మహిళ కళాశాల ప్రిన్సిపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్,ఆలయం కమిటీ మాజీ ఛైర్మన్ సతీష్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, సాయి శ్యామ్ రెడ్డి, శ్రీనివాసులు ముదిరాజ్, పూడూరు కృష్ణ,షుకర్ బంగి సుదర్శన్, నాయకులు గోవిందు, కురుమన్న, గంట రమేష్, ధర్మ నాయుడు, నర్సింహులు, నాగేంద్ర యాదవ్, బాలాజీ,వీరేష్, ప్రవీణ్, లెక్చరర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వివేక్ వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నందు బుధవారం రోజున నూతనంగా తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనులు, కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా వారికి బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ కుమార్ తో కలిసి వర్దన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంతి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జిన్నారం మండల రైతులతో ప్రత్యక్ష సంభాషణ

### -పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గోదావరి

: పఠాన్ చేరు నియోజకవర్గం జన్నారం మండలం సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిన్నారం మండలం మాదారం అనంత రెడ్డి గార్డెన్ లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ రఘునందన్ రావు, కరీంనగర్ ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజిరెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యనాయకులు మాట్లాడుతూ ..కేంద్రంలో నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన నేపథ్యంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతులకు అనుకూల నిర్ణయాలు రైతు సంక్షేమ పథకాలను రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆదెల్లి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, మాణిక్ రావు, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా రాష్ట్ర నాయకులు, రైతు సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్ కేటాయించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు డైట్ కాంట్రాక్ట్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ఈ కాంట్రాక్ట్ 2 సంవత్సరాల పాటు ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.**

## మానవతా విలువను చాటుతున్న యూత్ కారేజ్ అధ్యక్షులు అదిల్

):యూత్ కారేజ్ అధ్యక్షులు అదిల్ మానవతా విలువను చాటుతున్నారు ... షాద్ నగర్ యువతను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా సమాజంలో సంఘీభావ భావనను ఏర్పరచేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఆదిల్ ఆధ్వర్యంలో ఏర్పాటైన షాద్నగర్ యూత్ కరేజ్ పాజ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా వృథా ఆహారాన్ని సేకరించి, అవసరమైన వారికి పంచడం ద్వారా ఒకవైపు పర్యావరణ సమస్యను తగ్గిస్తూ, మరోవైపు మానవతా విలువలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఆహార దానం ద్వారా మిగులు వనరులను ఉపయోగించుకుని పేదలకు భరోసా కలిగించగలిగితే అది మన సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపోతే ఆదిల్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించిన విశేషులు, ఆయనకు మరిన్ని అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. ఇకపై మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, యువతకు ఆదర్శంగా నిలవాలని అధ్యక్షుడు ఆదిల్ వ్యక్తం చేశారు.

## ప్రతిష్టాత్మక ఏఐ సదస్సులో గీతం ప్రాతినిధ్యం

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదులోని సీఎస్ఈ విభాగం అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ ఇటీవల లండన్ లో నిర్వహించిన కృత్రిమ మేధస్సు (ఏఐ) సదస్సులో విశిష్ట అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేశారు. ఈ విషయాన్ని గీతం వర్గాలు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.యునైటెడ్ కింగ్ డమ్ (లండన్)లో ఈ నెలలో (జూన్) జరిగిన 13వ అంతర్జాతీయ ఇంటెలిజెంట్ కంప్యూటింగ్ థియరీ అండ్ అప్లికేషన్స్ (ఎఫ్ఐ సిటీఏ-2025) సదస్సులో ఆమె గీతంకు ప్రాతినిధ్యం వహించినట్టు తెలియజేశారు. లండన్ మెట్రోపాలిటన్ విశ్వవిద్యాలయంలో కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ (ఏఐ అండ్ డీఎస్) పరిశోధనా బృందం నిర్వహించిన ఈ సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలు పాల్గొన్నట్టు వెల్లడించారు. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ లో ఎదురయ్యే సవాళ్లు, వాటి వినియోగంపై గీతం అధ్యాపకురాలు ప్రొఫెసర్ పర్వేకర్ కీలకోపన్యాసం చేశారన్నారు. విభిన్న పరిశ్రమలలో ఏఐ-ఎంఎల్ యొక్క క్లిష్టమైన పురోగతులు, వాస్తవ-ప్రపంచ వినియోగాలను ఆమె వివరించినట్టు తెలిపారు.సెర్బియాలోని సింగిడునమ్ విశ్వవిద్యాలయంలో అతిథ్య ఉపన్యాసకురాలిగా కూడా సేవలందిస్తున్న ప్రొఫెసర్ పర్వేకర్, అంతర్జాతీయ విద్యాపరమైన సంబంధాలు, సహకారాలకు ఊత మిస్తోందన్నారు. ప్రొఫెసర్ పర్వేకర్ మార్గదర్శనంలో సీఎస్ఈ చివరి ఏడాది విద్యార్థులు జి.సోహన్ కుమార్ రెడ్డి, ఆదిచేతన్ ఖోట్, టి.ఆశ్రిత్, బి.మణిచరణ్ రెడ్డి తదితరులు ఈ-కామర్స్ సైట్ల కోసం ఆటోమేటిక్ ధర పర్యవేక్షణ అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్టు తెలియజేశారు. ఈ పత్ర రూపకల్పన కోసం వారు చేసిన కృషి, దాని ఔచిత్యం, అందులోని ఆవిష్కరణలు అంతర్జాతీయ నిపుణుల ప్రశంసలు పొందాయన్నారు.ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వేదికలో గీతం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని

## కెటిఆర్ పై ఈ కార్ రేస్ కేసు విచారణ పేరుతో

### -అసత్యపు చర్యలు మానుకోవాలి..రవియాదవ్

: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీద్ బండ లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ యవజన విభాగం మాజీ అధ్యక్షులు మారబోయిన రవియాదవ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసి ఈ కార్ రేస్ కేసు విచారణ పేరుతో పార్టీ నాయకుణ్ణి బద్నాం చేసే కార్యక్రమంను పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు ఎన్ని చిల్లర ప్రచారాలు చేసిన ప్రజల మద్దతు కెటిఆర్ కు బిఆర్ఎస్ పార్టీ కి చెక్కు చెదరకుండా ఉంటుందని అన్నారు. ప్రజల కి సమస్యలు సృష్టించిన కాంగ్రెస్ అవినీతి అక్రమాలు త్వరలోనే బయటపడతాయి ప్రభుత్వాన్ని పరిపాలించడం చాతకాక కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లపై తప్పుడు కేసులు పెట్టడం వల్ల పార్టీ ప్రతిష్టను దెబ్బ తీయాలని ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీ కి భంగం తప్పదు అని మారబోయిన రవి యాదవ్ హెచ్చరించారు.

## నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి

నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం ఓదెల మండలం లోని రూపు నారాయణపేట గ్రామం వద్ద మానేరు వాగు పై 80 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మానేరు వాగు పై హై లెవెల్ వంతెన 80 కోట్లతో ప్రభుత్వం చేపట్టి పనులు ప్రారంభించిన సందర్భంగా స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వంతెన ప్రాముఖ్యత దృష్ట్యా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారులకు సూచించారు. వంతెన నిర్మాణ పనులను సంబంధిత ఈఈ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. 940 మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం, 2 కిలోమీటర్ల వరకు అప్రోచ్ రోడ్డు పనులు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు కు 3 కిలోమీటర్ల మేర గ్యాప్ ఉందని, ఇక్కడ కూడా రోడ్డు వేసేందుకు 7 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే లోపు సంబంధిత రోడ్డు సిద్ధం చేస్తామని అన్నారు. రోడ్డు విస్తరణ, అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు అవసరమైన భూమి త్వరగా సేకరించేందుకు స్థానిక రైతులు సహకరించాలని, ప్రజల సహకారం ఉంటే వేగవంతంగా పనులు పూర్తి చేయడానికి సాధ్యం అవుతుందని అన్నారు. లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు. ప్రజలకు లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని అన్నారు. ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసెందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించిందని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని, నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,ఆర్.అండ్.బి ఈ. ఈ .భావ్ సింగ్, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ప్రజా ప్రభుత్వానికి వారధిగా ఉంటాం

### -కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..జగదీశ్వర్ గౌడ్

హాఫీజ్ పెట్ డివిజన్ అభివృదే ధ్యేయంగా హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్ తో కలిసి పర్యటించిన జగదీశ్వర్ గౌడ్. హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోనిసాయి నగర్ బస్తీ, గేజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, హేమ దుర్గ టవర్స్, జనప్రియ అపార్ట్మెంట్స్, డాల్ఫిన్ టవర్స్ నందు ఏఈ ప్రతాప్, హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి మేనేజర్ హరి ఇతర అధికారులు, స్థానిక కార్పొరేటర్ పూజిత గౌడ్ తో కలిసి బస్తీలో పర్యటించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో నూతనంగా చేపటాల్సిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని, తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, కనకమామిడి నరేంద్ర గౌడ్, సుదర్శన్, సంజు సాగర్, ముజీబ్, కామోజీ, లాలూ పటేల్, హమీద్, కాసిం, కృష్ణ, పాషా, మల్లేష్, సంతోష్, విల్సన్, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, యుజిడీ పనులకు శంకుస్థాపన చేసిన

### -ఎమ్మెల్యే గూడెం..మహిపాల్ రెడ్డి

పఠాన్ చేరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం జర్నలిస్ట్ కాలనీలో 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, యూజీడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, సీనియర్ నాయకులు బండి శంకర్, అంతి రెడ్డి, జంగారెడ్డి, రామచందర్, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు మరియు ఇంటర్ డిగ్రీ కళాశాలల వివరణలు

: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చింతలపూడి నియోజకవర్గంలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్ లు సంబంధిత వివరాలను తెలపడం జరిగింది. లింగపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో 600 మార్కులకు గా ను ఓ నికిత 550 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా బి గురువర్షిత 524 మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని స్వాధీనం చేసుకుంది. అలాగే 523 మార్కులతో గంగాభవాని తృతీయ స్థానాన్ని సాధించింది. ఈ పాఠశాలలో 230 మంది విద్యార్థులు గలరని ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు తరగతులు ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు బి శ్రీధర్ తెలిపారు. ధర్మాజీగూడెం ప్రైవేట్ పాఠశాల అనన్య విద్యాసంస్థల్లో డి కౌశిక్ 589 మార్కులతో ఫస్ట్ క్లాస్ సాధించగా టి జాశ్వితారెడ్డి 579 మార్కులతో సెకండ్ ర్యాంక్ రాగా, సిహెచ్ రమ్యశ్రీ కి 575 మార్కులు థర్డ్ ర్యాంక్ సాధించింది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాంబాబు కరస్పాండెంట్ కార్యదర్శి తెలిపారు. క్రిస్టియన్ పాఠశాలలో రంగా దీపిక 560 మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని చేరింది. కోడూరు సిరి 555 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉంది. కె స్వీటీ 546 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. ఈ పాఠశాలలో కేజీ మరియు 10వ తరగతి వరకు కలదు. మరొక పాఠశాలలో బీరోహిత 580 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకుంది. ఆ కరెస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విజయలక్ష్మి తెలిపారు. శ్రీ సాయి జూనియర్ కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ జి రత్న మాట్లాడుతూ బైపిసి ఎంపీసీ సీఈసీ గ్రూపులకు సంబంధించి వివరాలు తెలిపారు. మొన్న రాసినటువంటి పబ్లిక్ పరీక్షల్లో ఎంపీసీ గ్రూపులో 470 గాను వీ జాహ్నవి 457 సాధించి ప్రథమ స్థానాన్ని గెలుపొందింది. బైపీసీలో 440 కి గాను పరస కీర్తి 399 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. సీఈసీ గ్రూపులో 396 మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని గెలిచింది. అదేవిధంగా సీనియర్ విభాగంలో మార్కులకు ఏ సునీత 978 మార్కులు ఎంపీసీలో సాధించింది. బైపీసీలో 965 మార్కులు ఎం భార్గవి సాధించింది. సీఈసీలో యూ లీల స్వర్ణ మాధురి 8 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. అదేవిధంగా చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు ఫస్ట్ ఇయర్ అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుక కు సంఘీభావంగా

### నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయండి మండల పార్టీ నాయకులు.

ర్)ములుగు,మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు యూత్ నాయకులకు కార్యకర్తలకు నమస్కారం .కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఉదయం 9 గంటలకు ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద నుండి ఇంచర్ల ఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సమావేశం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి టీపీసీసీ మీడియా కమ్యూనేషన్ చైర్మన్ సామ రాంమోహన్ రెడ్డి స్టేట్ యూత్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ తదితర నాయకులు పాల్గొంటున్న సందర్భంగా ములుగు మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు,సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, మహిళ నాయకులు,అన్ని గ్రామ కమిటీల సభ్యులు, పిఎసిఎస్. చైర్మన్లు డైరెక్టర్లు, మీడియా మిత్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరిన ములుగు మండల పార్టీ అధ్యక్షుడు.ఎండీ చాంద్ పాషా.నల్లెల్ల భరత్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.

# సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు: కెటిఆర్



హైదరాబాద్: కాంగ్రెస్ హయాంలో సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు విమర్శించారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదు చేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. సివిల్ మ్యాటర్ లో దూరి పోలీసులు సెటిల్మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంత మాత్రం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నేత భూమిని కబ్జా చేయడంతో ఆత్మహత్య చేసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి కర్కబోయిన కుంటయ్య కుటుంబాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇవాళ సిరిసిల్లలో పరామర్శించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఏం చెబితే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు. మొన్న ఎసిబి విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి తన మనసు కకావికలమైందన్నారు. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదోదో ఊహించుకుంటారని, బయటికి గంభీరంగా కనిపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడా ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్దత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అని కెటిఆర్ స్పష్టం చేశారు. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు కుంటయ్యకి జరిగింది రేపు మరొకరికి జరిగే అవకాశం ఉందని, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపు చేయాలన్నారు. ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని కెటిఆర్ ప్రార్థించారు.

# అమిత్ షాతో నారా లోకేష్ భేటీ



**అమరావతి,:** ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడపుతున్నారు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. ఇక, ఈ పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.. 25 నిమిషాలకు పైగా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలతో పాటు.. తాజా రాజకీయ పరిణామాలపై కూడా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను అమిత్‌షాకు వివరించారు నారా లోకేష్.. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని.. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు.. ఇక, అంతకుముందు, భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు నారా లోకేష్.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాను. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరాను. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పగా, ఉపరాష్ట్రపతి ధన్కర్ గారు స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని వివరించాను. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకున్నానని చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకుని పోరాడానని ధన్కర్ తెలిపారు. ఈ సందర్భంగా యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశాను అని ట్వీట్ చేశారు మంత్రి నారా లోకేష్..

# ఎన్ని కుయుక్తులు పన్నినా.. జగన్ ప్రవాహాన్ని అడ్డుకోలేరు!



**అమరావతి,:** రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం చెందిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జగ్గంపూడి రాజా అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేక పోలీసులు ఆంక్షలు విధించారని మండిపడ్డారు. ఎన్ని కుయుక్తులు పన్నినా.. జగన్ ప్రవాహాన్ని అడ్డుకోలేరన్నారు. గతంలో ఎవరు ఇన్ని ఆంక్షలు పెట్టలేదని ఫైర్ అయ్యారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అవసరం వచ్చినప్పుడు సరైన గుణపాఠం చెబుతారు అని జగ్గంపూడి రాజా పేర్కొన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో మాజీ సీఎం వైఎస్ పర్యటిస్తున్నారు. అయితే ఈ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు. జగన్ కాన్వాయ్‌తో పాటు మూడు వాహనాలు, వంద మందికి మాత్రమే పోలీసులు అనుమతిచ్చారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే జగ్గంపూడి రాజా మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం చెందింది. రాష్ట్రంలో వైఎస్ జగన్‌కు వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేక పోలీసులు ఆంక్షలు పెట్టారు. ఎన్ని కుయుక్తులు పన్నినా జగన్ ప్రవాహాన్ని అడ్డుకోలేరు. గతంలో ఎవరు ఇన్ని ఆంక్షలు పెట్టలేదు. మీ పరామర్శలకు ఇన్ని ఆంక్షలు ఉన్నాయో ఓసారి గుర్తుచేసుకోండి' అని అన్నారు. 'కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సంక్షేమ పథకాలను తెప్ప తగలేశారు.సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం డబ్బులు ఏవి?. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై జిల్లా కలెక్టరేట్ల ఎదుట ఆందోళన చేస్తాం. వాలంటీర్లు నెత్తిన శఠగోపం పెట్టారు. ఎండీయూ వాహనాలను తొలగించి రేషన్ కోసం ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు' అని జగ్గంపూడి రాజా మండిపడ్డారు.

# విమానయానం గాలిలో దీపం



ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్ర సీజన్‌లో వరసగా చోటు చేసుకొంటున్న హెలికాప్టర్ ప్రమాదాలు ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఆదివారం కేదార్‌నాథ్‌నుంచి గౌరీకుండ్‌కు వస్తున్న హెలికాప్టర్ గుప్తకాశి వద్ద కూలిపోవడంతో పైలట్, రెండేళ్ల చిన్నారి సహా హెలికాప్టర్‌లోని మొత్తం ఏడుగురూ చనిపోయారు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైన నెలన్నర రోజుల్లోనే ఇది అయిదో హెలికాప్టర్ ప్రమాదం కావడం గమనార్హం. ఇంతకు ముందు కూడా గత మే 8న ఉత్తర కాశీలో గంగోత్రికి యాత్రికులను తీసుకు వెళ్తున్న హెలికాప్టర్ లోయలో పడిపోవడంతో ఆరుగురు ప్రయాణికులు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మరో మూడు హెలికాప్టర్ ప్రమాదాలు సంభవించినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. అయితే నెలన్నర వ్యవధిలోనే ఇన్ని హెలికాప్టర్ ప్రమాదాలు ఎందుకు జరిగాయి? దీనికి కారణాలేమిటి? అన్న ప్రశ్నలు ప్రతిఒక్కరిలో తలెత్తుతున్నాయి. ఆదివారం జరిగిన ప్రమాదానికి వాతావరణం హటాత్తుగా ప్రతికూలంగా మారడమే కారణమని తెలుస్తోంది. పైలట్ దట్టమైన పొగమంచు మధ్యలోకి వెళ్లి ఉండవచ్చని, ఎదురుగా ఏముందో కూడా కనిపించని స్థితిలో హెలికాప్టర్ కొండను ఢీకొని కూలిపోయి ఉంటుందని నిపుణులు అంటున్నారు. అయితే ప్రమాదం జరిగిన తీరు గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ ప్రమాదం తెల్లవారు జామున 5.17 గంటల సమయంలో జరిగింది. వాస్తవానికి కేదార్‌నాథ్ లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉదయం 6 గంటలతర్వాతినుంచి సాయంత్రం వరకు మాత్రమే హెలికాప్టర్ సేవలకు అనుమతి ఉంది. దీనికి భిన్నంగా ఆర్యన్ ఏవియేషన్ లిమిటెడ్‌కు చెందిన హెలికాప్టర్ తెల్లవారుజామునే బయలుదేరడాన్ని గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థం అవుతుంది. కేదార్‌నాథ్ ఆలయం హిమాలయ పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ వాతావరణం క్షణాల్లో మారిపోతూ ఉంటుంది. పైగా అంతా నిటారయిన కొండలు, లోయలతో కూడిన దట్టమైన అటవీ ప్రాంతం. అలాంటప్పుడు భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఉత్తరాఖండ్ ప్రభుత్వం హెలికాప్టర్ సేవలకు అనుమతించింది కానీ భద్రత విషయాలను పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించదు. కంట్రోల్ టవర్స్ కానీ, వాతావరణానికి సంబంధించి ముందస్తు సమాచారాన్ని అందించే ఏర్పాట్లు కానీ లేకపోవడంతో హెలికాప్టర్ ఆపరేటర్లు తమ ఇష్టానుసారం హెలికాప్టర్ సర్వీసులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదాయానికి ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రయాణికుల భద్రతను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హెలికాప్టర్ ప్రమాదం తర్వాత ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేసిన ప్రకటన సైతం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అత్యవసర సమావేశం నిర్వహించాక రెండు రోజులు పాటు కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలకోసం కఠినమైన నిబంధనావళిని (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)ను రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతేకాకుండా డిజిసిఎ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కూడా ఏవియేషన్ కంపెనీలను ఆదేశించారు. హెలికాప్టర్ సర్వీసులను క్రమబద్ధీకరించడంతో పాటుగా ఒక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు. ఇదంతా బాగానే ఉంది కానీ చార్‌ధామ్ యాత్రకోసం చాలా ఏళ్ల క్రితమే హెలికాప్టర్ సర్వీసులను ప్రారంభించిన రాష్ట్రప్రభుత్వం ఇంతకాలంగా ఈ అంశాలపై ఎందుకు దృష్టిపెట్టలేదనే ప్రశ్న ఎవరికైనా వస్తుంది. 2010లో హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభమయ్యాయి కానీ ఇప్పటివరకు భద్రత విషయాన్ని పెద్దగా ఎవరూ పట్టించుకున్నట్లు కనిపించదు. వాస్తవానికి కేదార్‌నాథ్ యాత్ర అత్యంత శ్రమతో కూడుకున్నది. గతంలో దుర్గమమైన పర్వత మార్గంలో కాలినడకన, వృద్ధులు, పిల్లలు లాంటి వారయితే గుర్రాల మీద ఆలయానికి చేరుకునే వారు. అయితే హెలికాప్టర్ సర్వీసును ప్రవేశపెట్టిన తర్వాత రోజు రోజుకు దానికి ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వ ఏజన్సీ ఐఆర్‌సిటిసితో పాటుగా పలు ప్రైవేటు ఏవియేషన్ కంపెనీలు హెలికాప్టర్ బుకింగ్‌తో పాటు సర్వీసులను కొనసాగిస్తున్నాయి. యాత్రికులు సైతం ఈ సర్వీసులకే ఎక్కువ మొగ్గు చూపుతుండడంతో ఏవియేషన్ కంపెనీల మధ్య అనారోగ్యకరమైన పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఏటా ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. ముఖ్యంగా ఈ ఏడాది కేవలం 40 రోజుల్లోనే అయిదు ప్రమాదాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో దాదాపు 280 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇంకా కళ్ల ముందు మెదులుతున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. దట్టమైన మంచు కారణంగా చార్‌ధామ్ యాత్రలో భాగమైన నాలుగు ఆలయాలను ఏడాదిలో ఆరు నెలల పాటు మూసి ఉంచుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పర్యాటకం ప్రధాన ఆదాయ వనరు కావడంతో ఈ యాత్ర కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ ఉంటుంది. దీంతో భక్తుల సంఖ్య కూడా ఇటీవలి కాలంలో బాగా పెరిగింది. అదే ఇప్పుడు సమస్యలకు కారణమవుతోంది. ఆదాయంపై దృష్టిపెట్టిన ప్రభుత్వం అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపైన కూడా శ్రద్ధ చూపించాల్సి ఉంటుంది. వరస ప్రమాదాల తర్వాతనైనా రాష్ట్రప్రభుత్వం ఈ దిశగా దృష్టి సారించడం మంచి పరిణామమే. హెలికాప్టర్ సేవలపై నిఘాతో పాటుగా వాటి క్రమబద్ధీకరణ, వాతావరణంపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయడంలాంటి చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చు. ఎంతో శ్రమకు ఓర్చి చార్‌ధామ్ యాత్రకు వచ్చే భక్తులు క్షేమంగా, యాత్ర ముగించుకుని స్వస్థలాలకు చేరుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

# రాజకీయంగా డీలాపడ్డా కరీంనగర్



తొలి విడత మంత్రి వర్గ విస్తరణలో మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు మంత్రి వర్గంలో చోటు కల్పించారు. రెండవ విడత మంత్రి వర్గంలో పలువురు మంత్రి పదవులు ఆశించినా ధర్మపురి ఎంఎల్ఎ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పించింది. కరీంనగర్ జిల్లాకు మంత్రి పదవి లేకపోవడంతో మంత్రి శ్రీధర్ బాబు మాత్రమే అధికార కార్యక్రమాలైన జెండా పండుగలకు హాజరు అవుతున్నారు. జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలకు అడ్లూరి, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తారంటు ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. ఒకప్పుడు మంత్రులతో కళకళలాడిన కరీంనగర్ నేడు మంత్రులు లేక జిల్లా కేంద్రం వెలవెలబోతున్న ది. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది కరీంనగర్ దుస్థితి. తెలంగాణ సాధన కో సం ఏది తలపెట్టాలన్నా కరీంనగర్ నుంచే ప్రారంభం అయ్యేది. అలాంటి పేరున్న కరీంనగర్ జిల్లా కేంద్రానికి కాంగ్రెస్ పాలనలో అసలైన నాయకుడు లేక తల్లడిల్లుతున్నది. కరీంనగర్ కేంద్రం ఒక ప్పుడు మంత్రులతో రాకతో ఎర్రబుగ్గ కారులు కుయ్యి.. కుయ్యి అనే శబ్దాలతో కాన వచ్చిన కన్నారం ఇప్పుడు మాత్రం కానరావడం లేదని అందరి నోటా అదే మాట వినిపిస్తున్నది. సమస్యలు చెప్పుకుని.. విప్పుకుందామన్న సరై'అయి'నా లీడర్ లేకపాయే ప్రజల మంచికో.. చెడుకో జిల్లా కేంద్రంగా మంత్రి ఉండాలని కోరుకుంటున్నారు.

## రాజకీయంగా డీలాపడ్డా కరీంనగర్

కరీంనగర్ జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా.. వెలుగులు వెలిగిన జిల్లా.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించింది. తెరాస 14 సంవత్సరాల పాలనలో ఉమ్మడి జిల్లాలో నలుమూలల నుండి మూడు నియోజక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించి మంత్రి పదవులు ఇచ్చారు. కరీంనగర్ జిల్లాకు మంత్రి వర్గ విస్తరణలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధిక ప్రాధాన్యత కల్పించారు. నగరం స్మార్ట్ సిటీ నిధులతో అద్భుతంగా మారినప్పటికీ అధికార పార్టీకి అసలైన నేత లేక జిల్లా ఇప్పుడు వెలవెలబోతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 13 నియోజక వర్గాల్లో హుస్నాబాద్, సిద్దిపేట కొత్త జిల్లాలో ఉండగా, మిగతా 12 నియోజక వర్గాలు మాత్రం పాత కరీంనగర్‌లోనే ఉన్నాయి. 13 నియోజక వర్గాల్లో 5 స్థానాలైనా సిరిసిల్ల, కరీంనగర్, హుజురాబాద్, కోరుట్ల, జగిత్యాలలో గులాబీ జెండా ఎగిరింది. మిగతా 8 స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగిరింది. తొలి విడత మంత్రి వర్గ విస్తరణలో మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు మంత్రి వర్గంలో చోటు కల్పించారు. రెండవ విడత మంత్రి వర్గంలో పలువురు మంత్రి పదవులు ఆశించినా ధర్మపురి ఎంఎల్ఎ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పించింది. కరీంనగర్ జిల్లాకు మంత్రి పదవి లేకపోవడంతో మంత్రి శ్రీధర్ బాబు మాత్రమే అధికార కార్యక్రమాలైన జెండా పండుగలకు హాజరు అవుతున్నారు. జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలకు అడ్లూరి, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తారంటు ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. రెండు పార్లమెంట్ నియోజక వర్గాలు ఉండగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని చెన్నూరు, మంథని, ధర్మపురి నియోజకవర్గాల ఎంఎల్ఎలకు మాత్రం మంత్రి పదవులు దక్కగా, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్ ఎంఎల్ఎ పొన్నం ప్రభాకర్‌కు మాత్రమే మంత్రి వర్గంలో చోటు లభించింది. కరీంనగర్ పాత జిల్లా ఒకప్పుడు వెలుగులు వెలుగగా ఇప్పుడు మాత్రం మంత్రులతో విడిపోయిన జిల్లాలు వెలుగులు వెలుగుతున్నాయని అందరినోటా అదే మాట వినిపిస్తున్నది. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరుతో కరీంనగర్ జిల్లాకు సరైనా పదవులు రావడం లేదని ఆ పార్టీ నేతల్లో చర్చ జరుగుతున్నది. ఇటీవల ఉమ్మడి జిల్లాలో పలు చోట్ల జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో తోపులాట, కుస్తీలాటే.. దీనికి నిలువెత్తు సాక్షం ఎఐసిసి నేతలే అని చెప్పక తప్పదు. అప్పటి తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ అండదండలతో స్మార్ట్ సిటీ హోదా దక్కించుకున్న విషయం అందరికీ తెలిసిందే. కరీంనగర్ అభివృద్ధికి నిధుల కొరత లేకున్నా నేడు అభివృద్ధి పనులకు ఆటంకాలు కలుగక తప్పడం లేదు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత కూడా కరీంనగర్ ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది. ప్రతి పథకాన్ని కరీంనగర్ నుండే ఆనాటి సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టారు. ఇప్పుడు మాత్రం ప్రభుత్వ పాలకుల మదిలో కానరావడం లేదు. ఎలాంటి అభివృద్ధి ముందుకు సాగడం లేదని, పని చేసే వారికి గుర్తింపు ఇవ్వడం లేదని జరిగిన కాంగ్రెస్ సమావేశాలో పార్టీ శ్రేణులు ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసి నిరసన తెలపగా, అగ్రనేతల బుజ్జగింపులతో నిరసనలు సద్దుమణిగాయి. కరీంనగర్‌కు లీడర్ అనే వ్యక్తి లేకపోవడంతో అధికారులు సైతం తమకు పని చేయడం లేదని ఆ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న లీడర్ వద్దకు వెళ్దామన్నా మరో లీడర్‌కు సమాచారం వెళుతుందని గుట్టుచప్పుడు కాకుండా ఉంటున్నారు. ఉద్యమ పోరు జిల్లా కేంద్రంలో ఒక మంత్రినే ప్రతి కార్యకర్తకూ, ప్రతి ఒక్కరికీ పని జరుగుతుందని చెప్పుకుంటున్నారు. బిఆర్ఎస్ మాత్రం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నెరవేర్చడం లేదని వ్యతిరేక ప్రచారం చేస్తుంటే వారి ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు సలహాలతో కూడిన కార్యక్రమాలను చేద్దామని కాంగ్రెస్ శ్రేణులు ఉన్నా కూడా ముందుకు నడిపించే నేత లేదని వారిలో చర్చ మొదలైంది. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించి కరీంనగర్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# భారత్‌కు పశ్చిమాసియా సెగ



ఉరుము ఉరిమి మంగలంమీద పడిన చందంగా ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య రగిలిన యుద్ధజ్వాలల ప్రభావం పరోక్షంగా భారత్‌పై పడే సూచనలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇరాన్– ఒమన్ దేశాలను విభజిస్తూ, పర్షియన్ గల్ఫ్‌కు దారితీసే కీలకమైన హర్మూజ్ జలసంధికి యుద్ధం విస్తరించినట్లు తాజాగా ఆ ప్రాంతంలో మూడు నౌకలు దగ్ధమవడాన్ని బట్టి తెలుస్తోంది. అదే నిజమైతే, భారత్ సహా అనేక దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకుని విలవిల్లాడే పరిస్థితి ఎంతో దూరంలో లేదు. అత్యంత ఇరుకైన హర్మూజ్ జలసంధి ద్వారానే పశ్చిమాసియా దేశాలనుంచి ప్రపంచానికి రోజూ కోట్లాది పీపాల చమురు రవాణా అవుతూ ఉంటుంది. పశ్చిమాసియా దేశాలనుంచి భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ మార్గం ద్వారానే వస్తుంది. యుద్ధ సమయంలో ఈ మార్గం గుండా వెళ్తున్న చమురు ఓడలపై దాడులు చేసి, వైరిపక్షాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించడం కద్దు. నాలుగు దశాబ్దాల కిందట ఇరాన్ ఇరాక్ మధ్య యుద్ధం మొదలైనప్పుడు హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే చమురు ఓడలపై పరసర్పం దాడులు జరుపుకోవడంతో ప్రపంచ దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకున్న విషయం విస్మరించరాని అంశం. ఇరాన్ ఒమన్ దేశాలను విడదీసే హర్మూజ్ జలసంధిపై ఇరాన్‌దే ఆధిపత్యం. యుద్ధం ముదిరితే ఈ జలసంధిని ఇరాన్ మూసివేసే ప్రమాదం ఉంది. అలాగే ఇరాన్ నుంచి చమురును రవాణా చేసే ఓడలపై ఇజ్రాయెల్ దాడులు చేయనూవచ్చు. దీంతో చమురు అందక అనేక దేశాలు అల్లాడిపోవడం తథ్యం. భారత్‌కు సైతం ఒకప్పుడు ఇరానే అతి పెద్ద చమురు ఎగుమతిదారు. 2019లో అమెరికా ఆంక్షలు విధించడంతో ఇరాన్ నుంచి చమురు దిగుమతులు తగ్గించుకుని, రష్యా, ఇరాక్, సౌదీ అరేబియాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధిలో దాడులు పెరిగితే చమురు రవాణా స్తంభించిపోయి, ధరలు ఆకాశాన్నంటితే ఆ పరిణామం భారత్‌కూ ప్రమాద హేతువే. మరోవైపు దౌత్యపరంగానూ భారత్ చిక్కుల్లో పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలతో భారత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రెండింటిలో ఏదో ఒక దేశాన్ని ఎంచుకోమంటే అది భారత్‌కు ఆత్మహత్యాసదృశమే అవుతుంది. అందుకే ఎప్పటిలాగే తటస్థ వైఖరిని అవలంబిస్తోంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని నిర్ద్వంద్వంగా ఖండించగా, భారత్ మాత్రం దౌత్యపరమైన మార్గాల ద్వారా యుద్ధానికి పరిష్కారం కనుగొనాలంటూ మధ్యేమార్గాన్ని అనుసరించింది. షాంఘై సహకార సంస్థలో ఇరాన్, భారత్ రెండూ సభ్యదేశాలే అయినప్పటికీ భారత్ గోడమీది పిల్లివాటాన్ని ప్రదర్శించడం అనేక విమర్శలకు దారితీసింది. బ్రెజిల్‌లో వచ్చే నెలలో జరగనున్న బ్రిక్స్ సదస్సు కూడా భారత్‌కు సంకటంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. బ్రిక్స్ దేశాల కూటమిలో ఇరాన్‌కు కూడా సభ్యత్వం ఉండటంతో భారత్ పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా మారబోతోంది. ఇరాన్‌ను సమర్థించడం ద్వారా ఇజ్రాయెల్‌తో విభేదిస్తే అమెరికాతో కోరి కయ్యం తెచ్చుకున్నట్లే అవుతుంది. ఇక, ఇరాన్‌లో భారత్ ఇప్పటికే చేపట్టిన చాబహార్ ఓడరేవు నిర్వహణపై కూడా యుద్ధ మేఘాలు కమ్ముకున్నట్లే కనిపిస్తోంది. ఈ ఓడ రేవు కోసం భారత్ ఇప్పటికే కోట్లాది డాలర్లు ఖర్చు చేసింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఓడరేవు దెబ్బతింటే, అది భారత్‌కు తీరని నష్టం కలిగిస్తుంది. మరోవైపు ఇరాన్‌లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులను క్షేమంగా స్వదేశానికి తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. యుద్ధ నేపథ్యంలో ఇరాన్ గగనతలాన్ని మూసివేయడంతో టెహ్రాన్ నుంచి భూమార్గం ద్వారానే విద్యార్థుల్ని తీసుకురావలసి ఉంటుంది. ఇరాన్– ఇజ్రాయెల్ యుద్ధానికి చరమగీతం పాడేందుకు అగ్రదేశాలు చేయిచేయి కలపకపోతే చమురు సంక్షోభం ప్రపంచాన్ని కుదిపివేయడం తథ్యం. ఇప్పటికే చమురు ధరలు అంతకంతకూ ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో, యుద్ధం మరింత ముదిరితే ద్రవ్యోల్బణం పెచ్చుమీరి, అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం కావచ్చు.

అయితే, అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేస్తే తప్ప ఈ యుద్ధం ఆగేది కాదని అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ మొండికేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ తోనూ, ఇజ్రాయెల్ తోనూ స్నేహ సంబంధాలు గల భారత్ మధ్యవర్తిత్వానికి నడుం బిగించాలి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను నివారించే సామర్థ్యం భారత ప్రధానికి ఉందంటూ భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం.

శుభోదయం
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!



## 6వ రోజు ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర దాడులు..



### 609 మంది మృతి

**న్యూఢిల్లీ,:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య సైనిక వివాదం బుధవారం మరింత తీవ్రమైంది. వరుసగా ఆరో రోజు ఇరుపక్షాలు ఒకదానిపై ఒకటి భీకర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. ఇరుదేశాల వైమానిక దాడుల్లో ఇప్పటివరకు మొత్తం 609 మంది ప్రాణాలు కోల్పోగా వందల మంది పౌరులు గాయపడ్డారు. ఇరాన్‌లో 585 మంది మరణించగా.. ఇజ్రాయెల్‌లో 24 మంది వైమానిక దాడుల కారణంగా చనిపోయినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇజ్రాయెల్‌పై ఫట్టా-1 హైపర్‌సోనిక్ క్షిపణిని ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ తో దాడుల్లో ఈ క్షిపణిని ఇరాన్ మొదటిసారి ఉపయోగించినట్లు అంతర్జాతీయ నివేదికలు తెలిపాయి. ఈరోజు తెల్లవారుజాము నుండి.. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌పై క్షిపణులతో ఇరాన్ విరచుకుపడింది. దాదాపు 400 క్షిపణులను ప్రయోగించిందని.. వాటిని ఇజ్రాయెల్ అడ్డుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, అనుమానిత సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ టెహ్రాన్ సమీపంలో వైమానిక దాడులు కొనసాగిస్తోంది. కాగా, ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో చేరాలని డొనాల్డ్ ట్రంప్ ఆలోచిస్తున్నారని అమెరికా మీడియా నివేదించింది. దాంతోపాటు జీ7 శిఖరాగ్ర సమావేశం నుండి ట్రంప్ ఆకస్మికత్తుగా తిరిగి అమెరికా రావడంతో అమెరికా ఇజ్రాయెల్‌తో చేతులు కలుపుతుందనే ఊహాగానాలు మరింత బలపడ్డాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ మంగళవారం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడారని.. అమెరికన్ యుద్ధ విమానాలను రంగంలోకి దింపనున్నట్లు అమెరికా అధికారులు ధృవీకరించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఎక్కడ దాకున్నాడో తమకు తెలుసని.. మర్యాదగా బయటకు వచ్చి లొంగిపోవాలని ట్రంప్ హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో ఖమేనీ.. యుద్ధం ప్రారంభమైందని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ తర్వాత ఇరాన్, ఇజ్రాయోల్ పై దాడులకు దిగింది.

## అది నిజమే.. నేను కూడా బాధితురాలినే: వైఎస్ షర్మిల



**హైదరాబాద్, :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ పై ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక కామెంట్స్ చేశారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని ఆమె చెప్పారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన మాజీ ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు.. సుప్రీం ఆదేశాల మేరకు భారత్ కు వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటివరకు ఆయనను మూడుసార్లు విచారించిన అధికారులు.. ఈ కేసులో దూకుడు పెంచారు. మరోసారి ఈ కేసులో నిందితులైన ప్రణీత్ రావు వంటి వారిని మళ్లీ విచారిస్తూ కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్ షర్మిల ఫోన్ ట్యాపింగ్ పై స్పందించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ నిజమేనని చెప్పారు. "బైబిల్ మీద ప్రమాణం చేసి చెప్తున్నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది వాస్తవమే. నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గర వాళ్ల ఫోన్‌లు ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మని చెప్పినా వస్తా. ఫోన్ ట్యాపింగ్‌పై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు విచారణ వేగవంతం చేయాలి. తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్, జగన్ సంబంధం ముందు.. రక్తసంబంధం కూడా చిన్నబోయింది" అని షర్మిల పేర్కొన్నారు.

## డిజిటల్ సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యం: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: గూగుల్ ఆవిర్భావం నుంచి ప్రపంచం మారిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు మన జీవితం అంతా డిజిటల్‌తో ముడిపడిపోయిందని, డిజిటల్ సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమైన అంశమని వివరించారు. గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మన ఎకానమీ, గవర్నమెంట్ అన్ని డిజిటల్ అయ్యాయన్నారు. గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్ ఫస్ట్ ఛాయిస్ గా మారిందని, 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్‌గా మారుతుందని జోస్యం చెప్పారు. దేశ జిడిపికి తెలంగాణ 5 శాతం వాటా అందిస్తోందని, మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలను చేపట్టామని, మహిళా సాధికారతకు గూగుల్ సహకారం ఆశిస్తున్నామని పేర్కొన్నారు. జీఎస్ఇసి హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని స్పష్టం చేశారు. గూగుల్ అనేది ఇన్నోవేటివ్ కంపెనీ అని, మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం అని, నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశామని రేవంత్ వివరించారు. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని, తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారని కొనియాడారు. తమ ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చామని రేవంత్ స్పష్టం చేశారు.

## కేసీఆర్ సంచలన నిర్ణయం..
## రైతుల పక్షాన మరో పోరాటం..!



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# కాంతివేగంతో డేటా



## అత్యంత భద్రమైన క్వాంటమ్ కమ్యూనికేషన్ పరీక్ష సక్సెస్
## డీఆర్‌డీవో, ఐఐటీ ఢిల్లీ శాస్త్రవేత్తల ఘనత

ప్రపంచంలోనే అత్యాధునిక, అత్యంత సురక్షితమైన సమాచార బదిలీ విధానమైన క్వాంటమ్ కమ్యూనికేషన్స్‌లో భారత్ తన సత్తా చాటింది. తొలిసారిగా అత్యంత భద్రమైన డేటా ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ అయిన క్వాంటమ్ కమ్యూనికేష్‌ను విజయవంతంగా పరీక్షించామని రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)%-%ఢిల్లీ సంయుక్తంగా ప్రకటించాయి. దీంతో డేటా హ్యాకింగ్‌కు ఎలాంటి అవకాశంలేని విధానాన్ని భారత్ తన రహస్య సమాచారమార్పిడి కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభించింది. ఢిల్లీ క్యాంపస్‌లో ఫ్రీ-స్పేస్ ఆప్టికల్ లింక్ ద్వారా శాస్త్రవేత్తలు ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరీక్షించి చూశారు. ఈ వివరాలను రక్షణ శాఖ వెల్లడించింది. సెకన్‌కు 250 బిట్స్ సెక్యూర్ కీ రేటుతో ఈ విధానాన్ని పరీక్షించారు. ప్రయోగాన్ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అభినందించారు.

### ఏమిటీ క్వాంటమ్ కమ్యూనికేషన్?

క్వాంటమ్ కమ్యూనికేషన్ అనేది సాధారణ ప్రజలు అస్సలు నమ్మలేనంతటి, గమ్మత్తైన సమాచార మార్పిడి విధానం. సాధారణభాషలో చెప్పాలంటే.. ఇద్దరు స్నేహితుల వద్ద చెరో వాకీటాకీ ఉందనుకుందాం. వాకీటాకీ అనేది కాస్తంత దూరాలకు మాత్రమే పనిచేస్తుంది. కానీ ఈ స్నేహితుల్లో ఒకడు చంద్రమండలం మీద ఉన్నాసరే అతను మాట్లాడేది ఇతని వాకీటాకీలో వినిపిస్తే ఎలా ఉంటుంది?. మధ్యలో ఎవ్వరూ వీరి మాటలను ట్రాక్ చేయడంగానీ, హ్యాక్‌చేయడంగానీ కుదరకపోతే!. అద్భుతమే కదా. ఆ అద్భుతాన్ని సుసాధ్యంచేసే ప్రక్రియే క్వాంటమ్ కమ్యూనికేషన్. విశ్వంలోనే అత్యంత సూక్ష్మమైన కాంతి అణువు(ఫొటాన్)ల సాయంతో పూర్తి సురక్షితంగా సమాచారాన్ని చేరవేయవచ్చు.

### ఇదంతా క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్ మహిమ!

క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్ దృగ్విషయం కారణంగా ఇలా అతిసూక్ష్మస్థాయిలో డేటాను మరోచోటుకు బదిలీచేయొచ్చు. దూరంతో సంబంధంలేకుండా ఎంతటి దూరాల మధ్యనున్న అణువుల మధ్య కూడా ఒక మార్మికమైన బంధం, బదిలీ సాధ్యమవుతుంది. దీనినే క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్ అంటారు. కిలోమీటర్ దూరంలోని అణువుల మధ్య డేటా ట్రాన్స్‌ఫర్‌ను డీఆర్‌డీవో, ఐఐటీ శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తిచేశారు. దీనిని సింపుల్‌గా చెప్పాలంటే... 1990 దశకంలో పెద్ద హిట్ అయిన హీరో నాగార్జున సినిమా 'హలో బ్రదర్' చూసే ఉంటారు. అందులో కవల సోదరుల్లో ఒకరు ఎలా డ్యాన్స్‌చేస్తే మరొకరు అలాగే కాలుకదపడం, ఎలా ఫైట్‌చేస్తే అలాగే డిష్యుండిష్యుం పోరాటం చేయడం చూసే ఉంటారు. క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్‌లో కూడా అచ్చం ఇలాగే ఒక అణువుపై మనం సమాచారాన్ని నిక్షిప్తం చేస్తే 'క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్' ద్వారా దానితో అదృశ్యబంధం ఏర్పర్చుకున్న ఫొటాన్ కణం మీద సైతం అదే సమాచారం తక్కున ప్రత్యక్షమవుతుంది. పాత సినిమాల్లో మంత్రదండం సాయంతో మాంత్రికుడు ఒకచోట మాయమై మరోచోట ప్రత్యక్షమైనట్లు డేటా సైతం ఒక చోట నుంచి మరో చోటుకు కాంతివేగంతో ప్రసారమవుతుంది. నేటి సైబర్ ప్రపంచంలో దాదాపు ప్రతీ సమాచారం హ్యాకర్ల చేతికి చిక్కుతుంది. కానీ క్వాంటమ్ కమ్యూనికేషన్‌లో ఇది అసాధ్యం. ఒకవేళ అత్యంత నిపుణుడైన హ్యాకర్ ఈ జంట మధ్య డేటాచోరీకి యత్నిస్తే వెంటనే ఈ సెండర్, రిసీవర్లకు తెల్సిపోతుంది.

### ఫ్రీ-స్పేస్ ద్వారా..

ఫ్రీ-స్పేస్ అంటే బహిరంగంగా ఈ సమాచార బదిలీ జరుగుతుంది. ఇందులో ఎలాంటి కేబుళ్లకు, వైర్లకు పనిలేదు. వేల కిలోమీటర్లదూరంలోని రెండు భవంతుల మధ్య, రెండు శాటిలైట్ల మధ్య కూడా క్వాంటమ్ కమ్యూనికేషన్‌ను ఉపయోగించవచ్చు. సైనిక రహస్యాల స్థాయిలో అత్యంత సురక్షితంగా డేటాను పంపించడానికి ఇప్పుడు అందుబాటులో ఉన్న అన్ని ఇంటెలిజెన్స్ టూల్స్ కంటే క్వాంటమ్ కమ్యూని కేషన్ అనేది మెరుగైంది. ఈ విధానంలో పంపే సమాచారాన్ని మూడో వ్యక్తి పసిగట్టలేరు. భారత్‌లో భవిష్యత్తులో క్వాంటమ్ నెట్‌వర్క్ లు, అల్ట్రా సెక్యూర్ ఇంటర్నెట్ కనెక్షన్లకు ఈ విధానం బాటలువేయనుంది. ఎన్‌క్రిప్షన్ ద్వారా జాతీయ భద్రత, రక్షణ, ఆర్థిక, టెలికమ్యూనికేషన్స్ రంగాల్లో భవిష్యత్తులో ఈ సాంకేతికతను విరివిగా వాడుకోవచ్చు.

# పిల్లలను కనడానికి ఆలోచిస్తున్న వైనం

### ఇప్పుడే వద్దు! ఇద్దరు చాలు!!
### వద్దనుకోవడం లేదా వాయిదాకు మొగ్గు
### ఆర్థిక, అనారోగ్య సమస్యలే ప్రధాన కారణం
### అమెరికా, భారత్‌లలో కొన్ని విషయాల్లో పోలికలు ఐక్యరాజ్యసమితి నివేదికలో ఆసక్తికర అంశాలు



'ఉద్యోగం / వ్యాపారంలో స్థిరపడాలి. ఆ తర్వాతే పెళ్లి, పిల్లలు'.. ఇంతేగా ఓ సగటు యువతీ, యువకుడి ఆలోచన. ఇదంతా పెళ్లికి ముందు. పెళ్లి తర్వాత వారి ఆలోచనల్లో చాలా మార్పులొస్తున్నాయి. ఇప్పుడే వద్దు అని చెప్పేవారు కొందరైతే.. ఇద్దరిని మించి పెంచలేం బాబోయ్ అంటున్నవారు మరికొందరు. పిల్లలను వద్దనుకోవడానికి లేదా వాయిదా వేయడానికే మొగ్గుచూపుతున్న జంటల సంఖ్య పెరుగుతోంది. ప్రధానంగా విద్యావంతులైన మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. ఆర్థిక, అనారోగ్య సమస్యలే పిల్లలను కనాలా వద్దా అన్న నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.

### అనారోగ్య సమస్యలు

వంధ్యత్వం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు భారత్‌లో 13 శాతం, అమెరికాలో 16 శాతం మంది వెల్లడించారు. పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పీసీఓఎస్) వంటి హార్మోన్ల సమస్యలు, థైరాయిడ్, ఊబకాయం వంటివి సంతానోత్పత్తికి ఆటంకంగా మారుతున్నాయి. సమయపాలన లేని ఆహారపుటలవాట్లుబీ విధులు, ఉద్యోగంలో భాగంగా గంటల తరబడి కంప్యూటర్లకు అతుక్కుపోవడం, శారీరక శ్రమ లేమి, వంశపారంపర్యంగా వస్తున్న సమస్యలు కూడా తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. గర్భధారణ సమయంలో సరైన వైద్య సంరక్షణ లేకపోవడం కారణమని భారత్‌లో 14 శాతం, యూఎస్‌లో 8 శాతం మంది తెలిపారు. గర్భం వచ్చిన తర్వాత తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించాలి. వారు సూచించిన పరీక్షలు చేయించడంతోపాటు, మందులు వాడాలి. ఈ ప్రక్రియను ఆర్థికంగా భారంగా భావించడమో, లేదా వైద్య సౌకర్యాలు లేకపోవడమో కారణంగా.. మాతృత్వాన్ని కాదనుకోవడమో, వాయిదా వేయడమో చేస్తున్నారు.

**పిల్లలు వద్దనుకోవడం లేదా పిల్లలను కనడం వాయిదా వేయడానికి కారణం (చెప్పినవారి శాతం)**

| కారణం | భారత్ | అమెరికా |
|---|---|---|
| ఆర్థిక పరిమితులు | 38 | 38 |
| నిరుద్యోగం, ఉద్యోగ అభద్రత | 21 | 17 |
| వంధ్యత్వం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు | 13 | 16 |
| గర్భధారణ సంబంధిత వైద్య సంరక్షణ లేమి | 14 | 8 |
| నాణ్యమైన పిల్లల సంరక్షణ లేమి | 18 | 12 |
| భాగస్వామి తక్కువ మంది పిల్లలను కోరుకోవడం | 19 | 19 |
| తీవ్రమైన అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులు | 15 | 12 |
| గృహ సంబంధ సమస్యలు (అధిక అద్దెలు, సరిపడా స్థలం లేకపోవడం వగైరా) | 22 | 15 |

### చూసుకునేవారు లేక..

తగినంత/నాణ్యమైన పిల్లల సంరక్షణ అవకాశాలు లేకపోవడం కారణమని భారత్‌లో 18 శాతం, అమెరికాలో 12 శాతం మంది తెలిపారు. అంటే పిల్లలను చూసుకోవడానికి పెద్దవారు అందుబాటులో లేకపోవడం, సంరక్షణ కేంద్రాల లేమి.. కుటుంబాలను గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి. పిల్లలను చూసుకునేవారు లేకపోతే తల్లిదండ్రులు పని చేయడం కష్టతరం అవుతుంది. వారి ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మహిళలు ఉద్యోగాలకు దూరం కావడానికి దారితీస్తుంది. ఇలాంటి కారణాలతో భాగస్వామి తక్కువ మంది పిల్లలను కోరుకోవడమూ ప్రధాన కారణమని భారత్, యూఎస్‌లలో 19 శాతం మంది వెల్లడించారు. మనదేశంలో జననాల రేటు 1960లలో సగటున ఒక్కో మహిళకు సుమారు 6గురు పిల్లలుగా ఉండేది. ఇప్పుడు ఇది 1.9కి పడిపోయింది. అంటే ఇద్దరు పిల్లలు కూడా కాదన్నమాట. ప్రపంచ సగటు 2.2తో పోలిస్తే ఇది తక్కువే. ఇందుకు ఆర్థిక పరిమితులు, ఉద్యోగ అభద్రత, అనారోగ్య సమస్యలు... ఇలా ఎన్నో కారణాలు. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్‌పీఏ) రూపొందించిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ 2025' నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచ జనాభాలో 37 శాతం మంది ఉన్న భారత్, అమెరికా వంటి 14 దేశాల్లో ఈ సర్వే నిర్వహించారు.

### ఇద్దరు చాలంటున్నారు

ఎంతమంది పిల్లలు కావాలని అడిగితే ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది చెప్పిన సమాధానం.. ఇద్దరు! మనదేశంలో అసలు పిల్లలే వద్దన్నవారు సగటున 5 శాతం కాగా, ఇది అమెరికాలో సుమారు 14 శాతం కావడం గమనార్హం. ఒక్కరే చాలని మనదేశంలో సగటున 14 శాతం మంది చెబితే.. అమెరికాలో కేవలం 7 శాతం మందే ఇలా కోరుకున్నారు. ఇద్దరు బిడ్డలు కావాలని మనదేశంలో పురుషుల్లో 33 శాతం, మహిళల్లో 41 శాతం మంది చెప్పారు. అమెరికాలో ఇలా కావాలన్నవారి సగటు కేవలం 26 శాతమే. మనదేశంలో ముగ్గురు లేదా నలుగురు పిల్లలు కావాలన్నవారు స్త్రీ, పురుషుల్లో గరిష్ఠంగా 6 శాతాన్ని కూడా మించలేదు. ఆసక్తికరంగా అమెరికాలో ఇలా కావాలన్నవారు దాదాపు 16 శాతం.

### ఆర్థిక పరిమితులు

భారత్, అమెరికాలో ఆర్థిక పరిమితులే ప్రధానంగా మాతృత్వానికి అడ్డంకిగా ఉన్నాయని 38 శాతం మంది వెల్లడించారు. ఆదాయ అసమానతలు, అప్పులు పేరుకుపోవడం, ఊహించని ఖర్చులు, ఉద్యోగ భద్రత లేకపోవడం, నిరుద్యోగం, పొదుపు లేకపోవడం లేదా సరైన ఆర్థిక ప్రణాళిక లేకపోవడం వంటి ఆర్థిక పరిమితులు చుట్టుముడుతున్నాయి. ఈ సవాళ్లే కుటుంబ జీవితంలోని వివిధ అంశాలను.. ప్రధానంగా బిడ్డలను కనాలన్న నిర్ణయాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయి. పిల్లలను వద్దనుకోవడానికి.. నిరుద్యోగం లేదా ఉద్యోగం పోతుందేమోనన్న అభద్రతాభావం కారణమని 21 శాతం భారతీయులు, 17 శాతం అమెరికన్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా జాబ్ మార్కెట్‌లో అనిశ్చితి ఒకవైపు.. ఏఐ వంటి నూతన సాంకేతికత రాకతో కొన్ని రంగాలకు చెందిన పలు విభాగాల్లో ఉద్యోగుల తీసివేతలు మరోవైపు.. వెరసి యువతకు ఉద్యోగాలు, కొత్త అవకాశాల వేట తప్పడం లేదు. ఇవన్నీ కూడా పిల్లలను కనాలా వద్దా అన్న నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయి.

# వలసలే వర్తమాన వాస్తవం



ఆకలి నుంచి, అగడ్తల నుంచి, వేధింపుల నుంచి, ఘర్షణల నుంచి, మృత్యువు నుంచి సుదూరంగా వెళ్లిపోవడానికీ, సురక్షితంగా బతకడానికీ సాధారణ ప్రజానీకం చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచంలో అంతకంతకూ ఎక్కువవుతున్నాయి. ప్రతి దేశంలోనూ జాతీయవాద ధోరణులు పెరిగి, మెజారిటీ వాదం ముదిరి సరిహద్దులు మూసుకుపోతున్నా బతుకుపోరులో పరాజితులవుతున్న సాధారణ జనం ఎప్పటిలా 'వలస గీతం' పాడుతూనే ఉన్నారు. నిరుడంతా ఒక దేశం నుంచి మరో దేశానికి కోట్లాదిమంది ప్రజానీకం వలసపోయారని లాన్సెట్ నివేదిక ప్రకటించింది. ఒక్క మాటలో- ప్రతి ఎనిమిది మందిలో ఒకరు స్వస్థలాలను వదిలిపోతున్నారు. ఒక్కో దేశంలో ఒక్కో సమస్య. నియంత పోకడలతో ఉండే పాలకులు కావొచ్చు... సాయుధ ముఠాల బెదిరింపుల వల్ల కావొచ్చు, కళ్లముందు జరుగుతున్న ఘర్షణలు ముదిరి తమను కూడా కబళిస్తాయన్న భయం కావొచ్చు-ఎందరెందరో సురక్షిత ప్రదేశాలను అన్వేషిస్తూ తెలియని తీరాలకు పయనమవుతున్నారు. వీటికి తోడు ఈ 21వ శతాబ్దంలో వాతావరణ మార్పుల కారణంగా వచ్చిపడుతున్న సమస్యలు కూడా వలసలను పెంచుతున్నాయని లాన్సెట్ నివేదిక సూచిస్తోంది. భారీ ఆనకట్టల నిర్మాణం, మైనింగ్, పరిశ్రమల స్థాపన వంటి వాటికి అభివృద్ధి పేరిట అనుమతులిస్తున్నారు. ప్రభుత్వాలు నామమాత్రంగా ఇచ్చే పరిహారం ఏ మూలకూ చాలక, చేసేందుకు పనులేమీ లేక వలసలు తప్పటం లేదు. ఇలాంటి 'అభివృద్ధి' పర్యవసానంగా కరువు, వరదలు, ఇతరేతర ప్రకృతి వైపరీత్యాలు కాటేస్తు న్నాయి. ఆహారం, మంచినీరు సంగతలా ఉంచి కనీసం తలదాచుకోవటానికి కూడా ఏమీ మిగలక పోవటం సమస్యాత్మకం అవుతోంది. ఇలాంటివారిని స్వదేశంలోనే సంశయంతో చూస్తారు. తమ వనరులు కాజేస్తారని, జీవికకు ముప్పు తెస్తారని ఆందోళన పడతారు. పరాయి దేశాలకు పోతే చెప్పేదేముంది? మన దేశం వరకూ చూస్తే వలసల్లో దాదాపు 99 శాతం అంతర్గతమైనవేనన్నది నిపుణుల మాట. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు వలసలు అధికంగా ఉంటుండగా, వారికి ఆశ్రయమిచ్చే రాష్ట్రాల్లో ఢిల్లీ, మహారాష్ట్రలది అగ్రస్థానం. వలసపోయే వారిలో ఇతరేతర సమస్యలకు తోడు ఆరోగ్య సమస్యలు కూడా తక్కువేమీ కాదు. ఎండనక, వాననక, తిండితిప్పలు లేక గత్యంతరం లేక కాలినడకన వెళ్లేవారుంటారు. ఎగిసిపడు తున్న అలలు కలవరపరుస్తున్నా, ఏ క్షణమైనా మింగేస్తాయన్న భయాందోళనలున్నా నాటుపడవ లపై సముద్రాలను దాటాలని చూసేవారూ ఉంటున్నారు. ఇలాంటివారంతా వ్యాధుల బారినపడి ఆదరించేవారు లేక, వైద్యసాయం అందక మృత్యుముఖంలోకి పోతున్నారు. తొలుత 2008లో, ఆ తర్వాత 2017లో ఐక్యరాజ్యసమితి ఈ సమస్యపై తీర్మానాలు చేసింది. ప్రత్యేకించి వలసదారుల ఆరోగ్యావసరాలను చూసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సభ్యదేశాలకు సూచించింది. అయిదేళ్ల క్రితం ప్రపంచ ఆరోగ్యసంస్థ ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. కానీ ఆ సంస్థలో దీనిపై శ్రద్ధపెట్టి పనిచేసే విభాగాలు ఆర్థిక సమస్యలతో మూతబడ్డాయి. వలసదారుల్ని చూసి భయపడే సాధారణ ప్రజానీకం, దీన్ని తమకనుకూలంగా మార్చుకుని అధికారం అందుకోవాలనుకునే రాజకీయ పక్షాల నాయకులు సమస్యను మరింత జటిలం చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో వలసదారుల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన చర్యలు కూడా ఉన్నాయి. కానీ పట్టించుకునే వారేరి? సక్రమంగా ఆలోచించి వినియోగించుకుంటే వలసదారులు ఏ సమాజాభివృద్ధికైనా తోడ్పడతారు. చాలా రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, బిహార్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చే నిర్మాణరంగ, వ్యవసాయరంగ కార్మికులకు పనులు లభిస్తున్నాయి. కానీ వారి యోగక్షేమాలు పట్టక పోవటం, వారి నైపుణ్యాభివృద్ధికి అవసరమైన పథకాలు లేకపోవటం సమస్యలకు దారి తీస్తోంది. దురదృష్టవశాత్తూ హింసనుంచీ, వేధింపులనుంచీ తప్పించుకుని వస్తున్న వలసదారుల్ని అనుమాన దృక్కులతో చూసే వైఖరి పెరుగుతోంది. ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించిన మొదట్లోనే ప్రపంచ మానవ హక్కుల డిక్లరేషన్ వెలువరించింది. దానికి అనుగుణంగా 1951లో శరణార్థుల ఒడంబడిక అమల్లోకొచ్చింది. మన దేశంతోపాటు ఇండొనేసియా, క్యూబా, ఎరిత్రియా, లిబియా వంటి దేశాలు దానిపై సంతకం చేయలేదు. అలా సంతకం చేయకపోయినా శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ వంటి దేశాలనుంచి వచ్చిన శరణార్థులను భారత్ ఆదుకుంది. టిబెట్ నుంచి వచ్చిన 80,000 మంది గత కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. కానీ ఆ ఒడంబడికను గుర్తించి సంతకం చేస్తే దానికింద శరణార్థులకు కల్పించాల్సిన తప్పనిసరి సదుపాయాలు వగైరా వుంటాయి. ఇక్కడికొచ్చినవారు వాటిని కోల్పోవాల్సి వస్తోంది. ఎంతో సంపన్నవంతమైన అమెరికాయే వలసలను అడ్డుకోవటానికి వేలాది మందిని జైళ్లపాలు చేస్తోంది. వెనక్కి పంపుతోంది. చాలా యూరప్ దేశాలు ఆ మార్గాన్నే అనుసరిస్తున్నాయి. ఇక అంతంత మాత్రం ఆర్థిక వ్యవస్థలతో సతమతమయ్యే దేశాల్లో శరణార్థులను, వలసదారులను ఆదరిస్తారని ఆశించటం దురాశే. ఎవరెంత వ్యతిరేకిస్తున్నా, ద్వేషిస్తున్నా వలసలు ముందు మరింత పెరుగుతాయని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. ఎందుకంటే వారు తమ ఇష్టానుసారం రావటం లేదు. తప్పనిసరై, గత్యంతరం లేక స్వస్థలాలను వదల వలసి వస్తోంది. వలసలను వ్యతిరేకించటం కాక, వాటిని అనుకూలంగా మలుచుకోవటం ఎలాగో నేర్చుకోవటం అన్ని దేశాలకూ తప్పనిసరి.